ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY



16 **కుమరం భీం**

సోమవారం 21 ఆగస్టు 2017

మబ్బే.. మసకేసిందిలే..



జిల్లాలో మొన్నటివరకు ముఖం చాటేసిన మేఘాలు.. రెండు రోజులుగా జిల్లా ప్రజలను ఎడాపెడా తడిపేస్తున్నాయి.. అల్పపీడన ద్రోణి ప్రభావంతో జిల్లాలో విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి. శనివారం రాత్రి మొదలైన వాన ఆదివారం తెల్లవారుజాము వరకు కురియడంతో.. బారెడు పొద్దెక్కినా మబ్బుల మాటున సూరీడు కానరాలేదు.. ఆహ్లాదకరమైన ఆ దృశ్యాన్ని 'ఆంధ్రజ్యోతి' కెమెరాలో బంధించింది.

- సిర్పూర్(యు)

జిల్లాలో విస్తారంగా వర్షాలు

- ఆసిఫాబాద్‌లో 9 సెంటీమీటర్ల వర్షపాతం నమోదు
- ఇళ్లలోకి చేరిన వరద నీరు
- ఇబ్బందులు ఎదుర్కొన్న ప్రజలు
- కెరమెరిలో నీటమునిగిన పత్తిపంట

- ఆసిఫాబాద్ 3లో



ఆసిఫాబాద్ కంఠకాలనీలో ఇళ్లలోకి చేరిన వరదనీరు

స్వచ్ఛంద సంస్థలు పల్లెల్లో వైద్య సేవలందించాలి

- ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన
- వచ్చిన వారికి భోజనం సదుపాయం
- పరీక్షలు చేయించుకున్న కలెక్టర్, ఎస్పీ

2లో



కార్యక్రమంలో మాట్లాడుతున్న కలెక్టర్ చంపాలాల్ →

మలిదశ పోరాటం

- ఎస్పీఎం మూతపడి మూడేళ్లు
- అమలుకు నోచుకోని పాలకుల హామీలు
- భవిష్యత్తుపై బెంగతో కన్నుమూస్తున్న కార్మికులు
- మిల్లు పునరుద్ధరణకు కార్మిక నాయకుల డిమాండ్
- వచ్చేనెల 27న 'చలో ప్రగతి భవన్'కు ఏర్పాట్లు
- అక్టోబరు 2 నుంచి ఆమరణ దీక్షకు నిర్ణయం
- కార్మికవాడల్లో పరిరక్షణ కమిటీ ముమ్మర ప్రచారం

సిర్పూర్ పేపర్ మిల్లు మూతపడి మూడేళ్లు గడిచింది. కార్మికుల పోరాటం ఫలితంగా మిల్లును పునరుద్ధరించేందుకు చర్యలు చేపడుతామని పాలకులు హామీ ఇచ్చారు. ఏళ్లు గడుస్తున్నా హామీలు నీటిమూటలయ్యాయి. భవిష్యత్తుపై బెంగతో 20 మంది కార్మికులు కన్నుమూశారు. ఇక ఉపేక్షించేది లేదని.. కార్మికులు మలిదశ పోరాటానికి సిద్ధం కావాలని ఎస్పీఎం పరిరక్షణ కమిటీ నాయకులు పిలుపునిచ్చారు. సెప్టెంబరు 27న 'చలో ప్రగతి భవన్' నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. అప్పటికీ సర్కారు నుంచి స్పందన రాకుంటే అక్టోబరు 2 నుంచి ఆమరణ దీక్ష చేపట్టాలని నిర్ణయించారు. పెద్ద సంఖ్యలో కార్మికులను కదిలించేందుకు కార్మిక వాడల్లో ముమ్మరంగా ప్రచారం చేస్తున్నారు.

- కాగజ్‌నగర్ 2లో



మూతపడిన సిర్పూర్ పేపరు మిల్లు

మలిదశ పోరాటం..

కాగజ్‌నగర్: తెలంగాణ రాష్ట్రంలో అతి పెద్ద పేపర్ మిల్లు మూతబడి ఇప్పటికీ మూడేళ్లు గడిచింది. తొలి దశ పోరాటంలో కాగజ్‌నగర్ నుంచి హైదరాబాద్ వరకు కార్మికుల పోరాటం చేశారు... ఈ పోరాట ఫలితంగా మంత్రులు, డిప్యూటీ స్పీకర్, ఎమ్మెల్యేలు కూడా మిల్లు పునరుద్ధరణకు తప్పకుండా చర్యలు తీసుకుంటామని హామీ కూడా ఇచ్చారు. హామీలిచ్చి మూడేళ్లు గడిచింది.. 20 మంది కార్మికులు కూడా భవిష్యత్తు బెంగతో చనిపోయారు.. ఇక చేసేదీ ఏమీ లేదు.. మలి దశ పోరాటం చేయాలని ఎస్పీఎం పరిరక్షణ కమిటీ నాయకులు పిలుపునిచ్చారు. ఈ పిలుపు మేరకు సెప్టెంబరు 27కల్లా హైదరాబాద్ ప్రగతి భవన్‌లో అధికార పార్టీ మంత్రులతో, సీఎం కేసీఆర్‌తో ప్రత్యేక అనుమతి తీసుకొని మిల్లు భవిష్యత్తుపై స్పష్టమైన ప్రకటన తీసుకునేందుకు అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నారు.. ఒకవేళ ఈ సమయంలో కూడా ఎలాంటి నిర్ణయాలు కూడా పూర్తిగా రాకుంటే ఆక్టోబరు 2 నుంచి ఎస్పీఎం పరిరక్షణ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఆమరణ నిరాహార దీక్ష చేపట్టేందుకు ఏర్పాట్లు పూర్తిచేస్తున్నారు.

ఎన్నాళ్లీ నిరీక్షణ...

ఎస్పీఎం పునరుద్ధరణ విషయంలో ఇప్పటివరకు చర్యలు ఏమాత్రం పురోగతి కన్పించకపోవటంతో కార్మికులు విసిగిపోతున్నారు. ఎస్పీఎం పరిరక్షణ కమిటీ అధ్యక్షుడు తుమ్మ రమేష్ ఆధ్వర్యంలో సభ్యులంతా కలిసి భవిష్యత్తుపై నిర్ణయం తీసుకునేందుకు నాలుగు రోజుల క్రితం ప్రణాళిక రూపొందించుకున్నారు. త్వరలోనే మలి దశ ఉద్యమం చేపడుతామని ఈ నిర్ణయంతో మిల్లు పునరుద్ధరణపై స్పష్టమైన ప్రకటన వచ్చేంత వరకు కూడా ఈ ప్రక్రియ చేపడుతామని కార్మిక వాడల్లో కార్మికులతో వివరిస్తూ ప్రచారం చేస్తున్నారు. దీంతో కార్మికులు కూడా తాము కూడా మద్దతు పలుకుతామని, అంతా హైదరాబాద్‌కు వెళ్లేందుకు సిద్ధమని పేర్కొనటంతో మలి దశ పోరాటం కోసం అన్నీ ఏర్పాట్లు శరవేగంగా జరుగుతున్నాయి.

మిల్లు మూతపడిన తర్వాత ప్రభుత్వం తరుపున పలు బడా పారిశ్రామికవేత్తలతో చర్చలు జరిపింది. తర్వాత వివిధ రాష్ట్రాలకు చెందిన పెద్దపెద్ద పారిశ్రామికవేత్తలు పలుమార్లు వచ్చి మిల్లును చూసి వెళ్లిపోయారు తప్ప ఇంత వరకు ఎలాంటి పురోగతి లేకపోయింది. భవిష్యత్తుపై బెంగతో 20 మంది కార్మికులు కూడా చనిపోయారు. ఒక వైపు ఉపాధి లేకపోవటం.. మరో వైపు ఈఎస్ఐ ఆసుపత్రిల్లో మెరుగైన వైద్య చికిత్సలు కూడా అందకపోవటంతో నిత్యం నరకం అనుభవిస్తున్నారు. మిల్లు పునరుద్ధరణ విషయంలో పట్టించుకోవాల్సిన అధికారులు, ప్రజాప్రతినిధులు తీసుకుంటున్న చర్యలు ఆచరణలోకి రాకపోవటంతో కార్మికుల్లో పునరుద్ధరణపై పూర్తిగా ఆశలు సన్నగిల్లాయి. దీంతో మలి దశ పోరాటానికి సన్నద్ధం కావాల్సిన పరిస్థితి ఏర్పడింది.

ఇందుకు కూడా ఎస్పీఎం పరిరక్షణ కమిటీ నాయకులు కూడా కార్మిక వాడల్లో కార్మికులు, కుటుంబ సభ్యులతో కూడా చర్చలు జరిపి భవిష్యత్తు కార్యాచరణపై చర్చిస్తున్నారు. అంతేకాకుండా మిల్లు ఆస్తులన్నీ ఐడీబీఐ బ్యాంకు ఆధీనంలో ఉండటం.. తరచూ అగ్ని ప్రమాదాలు జరుగుతుండటంతో నిత్యం కార్మికులు హైరానా పడుతున్నారు.


ఎస్పీఎం పరిరక్షణ కమిటీ నాయకులు

మంత్రులిచ్చిన హామీలే అమలుకాలేదు..

-తుమ్మ రమేష్, ఎస్పీఎం పరిరక్షణ కమిటీ కన్వీనర్



మిల్లు పునరుద్ధరణ విషయంలో ఏడాది క్రితం భారీ పరిశ్రమల శాఖ మంత్రి కేటీఆర్ అసెంబ్లీ సాక్షిగా హామీ ఇచ్చారు. పునరుద్ధరణ విషయంలో అన్ని చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఇంతవరకు ఆచరణలోకి రాకపోవటం తో చాలా బాధగా ఉంది. ఇక ఎవరి మాట నమ్మాలో అర్థం కాని పరిస్థితి ఏర్పడింది. అధికార ట్రేడ్ యూనియన్ అధ్యక్షుడు హోంమంత్రి నాయిని నర్సింహారెడ్డి ఉన్నా కూడా ఇంతవరకు ఎలాంటి పునరుద్ధరణ జరగడంలేదు. కనీసం కార్మికులు చనిపోతున్నా కూడా పరామర్శించడం లేదు. ఇంకా ఎవర్ని నమ్మాలో అర్థం కావటం లేదు. ఇదే విషయాన్ని కార్మికులకు స్పష్టంగా వివరిస్తున్నాం. అంతా మలిదశ పోరాటానికి సిద్ధమవుతున్నారు.

మలిదశ పోరాటమే శరణ్యం..

-జాన్ ప్రకాష్, ఎస్పీఎం పరిరక్షణ కమిటీ ప్రధాన కార్యదర్శి



ఎస్పీఎం పునరుద్ధరణకు మలిదశ పోరాటమే శరణ్యం. మూడేళ్ల పాటు నిరీక్షించాం. అయినా ఇంతవరకు పునరుద్ధరణ కాలేదు. పెద్ద స్థాయి నాయకులు, మంత్రులు పునరుద్ధణ విషయంలో స్పష్టమైన హామీలిచ్చినప్పటికీ ఆచరణలోకి రాలేదు. ఇప్పుడు తినేందుకు కూడా కష్టంగా ఉంది. ఉపాధి లేదు. కేవలం రేషన్ సరుకుల మీదనే కాలం వెళ్లదీయాల్సిన పరిస్థితి ఏర్పడింది. ప్రభుత్వం ఇకనైనా కార్మికుల కష్టాలను దృష్టిలో పెట్టుకొని ప్రత్యామ్నాయ దిశగా స్పందించి మిల్లు పునరుద్ధరణపై చర్యలు తీసుకుంటే బాగుంటుంది. కార్మికులు కూడా మలి దశ పోరాటానికి సన్నద్ధమవుతున్నారు.

అక్రమ డిప్యూటేషన్లను వెంటనే రద్దు చేయాలి

- ఆటా జిల్లా అధ్యక్షుడు తలండి లక్ష్మణ్

ఆసిఫాబాద్: గిరిజన సంక్షేమ శాఖలో అక్రమ డిప్యూటేషన్లను రద్దు చేయాలని ఆదివాసీ ఉపాధ్యాయ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు తలండి లక్ష్మణ్ అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని రాయిసెంటర్ భవనంలో ఆదివాసీ టీచర్స్ అసోసియేషన్ (ఆటా) జిల్లాకార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజన సంక్షేమ శాఖలో అక్రమ డిప్యూటేషన్లను ప్రోత్సహిస్తున్న అధికారులను సస్పెండ్ చేయాలన్నారు. సమావేశంలో జిల్లాప్రధానకార్యదర్శి కోట్నాక వెంకట్రావు, సుధాకర్, భగవంతరావు, రాజారాం, దేవ్‌రావు, దాదాజీ, తిరుపతి, రమేష్, జంగు తదితరులు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన

ఆసిఫాబాద్ రూరల్: స్వచ్ఛంద సేవా సంస్థలు సేవలను గ్రామాల్లో విస్తృతపర్చాలని కలెక్టర్ చంపాలాల్ అన్నారు. ఆదివారం స్థానిక మైనార్టీ ఫంక్షన్ హాల్‌లు డాక్టర్ సంగీత పాండురంగ్ మెమోరియల్ సోసైటీ సహకారంతో సేవ్ హ్యాండ్స్ సోషల్ ఆర్గనైజేషన్, లెక్కల కృష్ణారెడ్డి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచితమెగా వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సేవా కార్యక్రమాలను నిర్వహించడం అభినందనీయమన్నారు. పది మందికి ఉపయోగపడేలా కార్యక్రమాలు చేపట్టాలన్నారు. ఎస్పీ సైతం మారుమూల ప్రాంతాల్లో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని, ఎస్పీ సహకారంతో త్వరలో మెగా క్యాంపును ఏర్పాటు చేయనున్నట్లు పేర్కొన్నారు. ఎస్పీ సన్‌ప్రీత్‌సింగ్ మాట్లాడుతూ పోలీసు శాఖ ఆధ్వర్యంలో మారుమూల గ్రామాల్లో వైద్యశిబిరాలను ఏర్పాటు చేస్తున్నామన్నారు. మారుమూల గ్రామాల్లో వైద్య సౌకర్యాలు తక్కువగా ఉన్నాయన్నారు. వైద్యం కోసం ఇతర ప్రాంతాలకు వెళ్తున్నారన్నారు. స్వచ్ఛంద సేవా సంస్థలు పట్టణాల్లోనే కాకుండా గ్రామాల్లో వైద్య శిబిరాలను ఏర్పాటు చేయాలని సూచించారు. జాయింట్ ట్రాన్సుపోర్టు కమిషనర్ పాండురంగ్ మాట్లాడుతూ తన భార్య పేరిట పలుజిల్లాల్లో వైద్య శిబిరాలను నిర్వహించినట్లు పేర్కొన్నారు. కుమరంభీం జిల్లాలో మారుమూల గ్రామాల్లో రాబోవు కాలంలో వైద్య శిబిరాలు ఏర్పాటు చేస్తామన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్, ఎస్పీ వైద్య పరీక్షలు నిర్వహించుకున్నారు. శిబిరానికి సుమారు 380 మంది రోగులు రాగా వారికి వైద్యులు సుమంత్, జోగేందర్‌లు వైద్యపరీక్షలు నిర్వహించారు. వైద్య శిబిరానికి వచ్చిన రోగులకు నిర్వహకులు భోజన సదుపాయంతో పాటు ఉచితంగా మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సేవ్ హ్యాండ్ సోషల్ ఆర్గనైజేషన్ అధ్యక్షుడు రవి, రీక్యాప్ అధ్యక్షుడు వెంకట్, తాజ్ ఫౌండేషన్ అధ్యక్షురాలు సహెరాభాను తదితరులు పాల్గొన్నారు.

మారుమూల గ్రామాలకు సేవలను విస్తరిస్తాం..

- వాసవి క్లబ్ ఇంటర్నేషల్ అధ్యక్షుడు ఆదికేశవన్

ఆసిఫాబాద్ రూరల్: వాసవి క్లబ్ సేవలను మారుమూల గ్రామాలకు విస్తరిస్తామని వాసవి క్లబ్ ఇంటర్నేషల్ అధ్యక్షుడు ఆదికేశవన్ అన్నారు. ఆదివారం మండలంలోని మారుమూల గిరిజన గ్రామమైన శాఖన్‌గొందిని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 300పైగా గ్రామాల్లో పర్యటించానని శాఖన్‌గొందిలో వాతావరణంలో ఎంతో బాగుందన్నారు. ఈ సందర్భంగా గ్రామస్తుల కోరిక మేరకు వాసవి క్లబ్ ఆధ్వర్యంలో బోర్‌వెల్‌ను ఏర్పాటు చేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు. అనంతరం గ్రామస్థులకు వాసవి క్లబ్ ఆధ్వర్యంలో దుస్తులు, విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ గందం శ్రీనివాస్, వాసవి క్లబ్ జోనల్ చైర్‌పర్సన్ గుండా ప్రమోద్, డిప్యూటీ గవర్నర్ ముక్త శ్రీనివాస్, డిప్యూటీ కోశాధికారి ఎకిరాల శ్రీనివాస్, సింగిల్‌విండో చైర్మన్ అలీ బీన్‌అహ్మద్, వాసవి క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు ముక్త విలాస్, కోడిప్యాక రవీందర్, కోశాధికారి గుండా సతీష్ తదితరులు పాల్గొన్నారు.

'కవి సమ్మేళనాన్ని విజయవంతం చేయాలి'

ఆసిఫాబాద్: ఆచార్య జయశం, కాళోజీల జయంతిలను పురస్కరించుకుని తెలంగాణ జాగృతి నిర్వహిస్తున్న కవి సమ్మేళనాలను విజయవంతం చేయాలని జిల్లా కన్వీనర్ చంద్రశేఖర్ అన్నారు. ఆదివారం స్థానిక మాతృశ్రీ జూనియర్ కళాశాలలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆసిఫాబాద్ పట్టణంలో ఈనెల 26న కవి సమ్మేళనాన్ని నిర్వహిస్తామన్నారు. ఆసక్తిగల వారు ఈనెల 24లోగా 9492368313, 9701554070లో సంప్రదించాలన్నారు. ఈ సమావేశంలో జాగృతి నియోజకవర్గ కన్వీనర్ సుశీల్, విద్యార్థి విభాగం కన్వీనర్ తనుకు సాయిశ్రావణ్, మనీష్, రవి, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవాలి

- జిల్లా ఎస్పీ సన్‌ప్రీత్‌సింగ్

ఆసిఫాబాద్: పోలీసులు నేర పరిశోధనలో సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవాలని ఎస్పీ సన్‌ప్రీత్‌సింగ్ అన్నారు. ఆదివారం జిల్లా పోలీసు కార్యాలయంలో సీసీటీఎన్ఎస్ ప్రగతిపై సమీ క్షించారు. జిల్లాలో సీసీటీఎన్ఎస్ నమోదు, వినియోగం తదితర అంశాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మా ట్లాడుతూ జిల్లాలో ఆధునిక సాంకేతికతను అందుబాటులో తీసుకువస్తున్నామని, దానికి అనుగుణంగా ప్రజలకు సేవలందించాలన్నారు. నేర పరిశోధనలో సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకుని కేసులపై పురోగతి సాధించాలన్నారు. ఈ సందర్భంగా సీసీటీఎన్ఎస్‌లో ప్రతిభకనబర్చిన ఈసుగాం పోలీసుస్టేషన్ కానిస్టేబుల్ శేఖర్‌కు ప్రోత్సాహకాన్ని అందజేశారు. కార్యక్రమంలో కాగజ్‌నగర్ డీఎస్పీ హబీబ్‌ఖాన్, సీఐలు వెంకటేశ్వర్లు,నాగేందర్, మదన్‌లాల్, ప్రసాద్‌రావు, అచ్చేశ్వర్‌రావు, ఎస్సైలు సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.


కానిస్టేబుల్‌కు ప్రోత్సహకాన్ని అందజేస్తున్న ఎస్పీ

జిల్లా వ్యాప్తంగా

విస్తారంగా వర్షాలు



కంరకాలనీలో ఇళ్లలోకి చేరిన వరద నీరు

ఆసిఫాబాద్: కుమరం భీం ఆసిఫాబాద్ జిల్లా వ్యాప్తంగా శనివారం రాత్రి, ఆదివారం తెల్లవారు జామున విస్తారంగా వర్షం కురిసింది. జైనూర్‌లో 37.6 మి.మీ, సిర్పూర్(యూ)లో 20.8 మి.మీ, తిర్యాణిలో 9.4 మి.మీ, రెబ్బెనలో 9.8మి.మీ, ఆసిఫాబాద్‌లో 90.2 మి.మీ, కెరమెరిలో 35.2 మి.మీ, వాంకిడిలో 25.0 మి.మీ, కాగజ్‌నగర్‌లో 20.2మి.మీ, సిర్పూర్(టి)లో 21.2మి.మీ, కౌటాలలో 30.4మి.మీ, బెజ్జూరులో 31.0 మి.మీ, దహెగాంలో 56.8 మి.మీల వర్షాపాతం నమోదు అయింది. ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలో 9 సెంటీమీటర్ల వర్షపాతం నమోదు కావడంతో పట్టణంలోని హడ్కో, కంరకాలనీల్లో పలువురి ఇళ్లలోకి వరద నీరు వచ్చి చేరడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. వరద నీటిలో పాములు కూడా రావడంతో ప్రజలు భయభ్రాంతులకు గురయ్యారు.

పంట చేలలో వరదనీరు

● పిడుగు పాటుకు దెబ్బతిన్న గృహోపకరణాలు

కెరమెరి : మండలంలో భారీ వర్షం కురిసి లో తట్టు ప్రాంతాల్లో గల పంట చేలలో వరద నీరు చేరింది. అలాగే మండలంలోని సావర్‌ఖేడ గ్రామంలో ఆదివారం తెల్లవారు జామున సోనులే హరి అనే రైతు పత్తి చేలో పిడుగు పడడంతో కొంత మేర పంట దెబ్బతింది. గ్రామంలో పలువురి టీవీలు, ఫ్యాన్లు సైతం కాలి పోయాయి. దెబ్బతిన్న పత్తి పంటను తహసీల్దార్ రాజేశ్వరి ఆదేశాల మేరకు వీఆర్వో ధనుంజయ్ పరిశీలించి పంచనామా నిర్వహించారు. ఈ సందర్భంగా బాధిత రైతు హరి ప్రభుత్వం ఆదుకోవాలని విజ్ఞప్తి చేశాడు.



అంబరావుగూడలో పంట పొలంలో చేరిన వరద నీరు

కొట్టం కూలి ఆవు మృతి



అందవెల్లిలో మృతి చెందిన ఆవు

కాగజ్‌నగర్ రూరల్: మండలంలోని అందవెల్లిలో శనివారం రాత్రి కురిసిన భారీ వర్షానికి పశువుల కొట్టం కూలడంతో ముత్తినేని వెంకటేశ్ అనే రైతుకు చెందిన ఆవు మృతి చెందింది. భారీ వర్షానికి పశువుల కొట్టం కూలడంతో ఆవు మృతి చెందినట్లు బాదితుడు వాపోయాడు. ఈ మేరకు వీఆర్వో సుదాం పంచనామా నిర్వహించారు. ఆవు విలువ రూ.10 వేలు ఉంటుందని , నివేదికను ఉన్నతాధికారులకు సమర్పించనున్నట్లు వీఆర్వో తెలిపారు.

నేట్నూర్ ఎంపీటీసీ ఆత్మహత్య



ఎంపీటీసీ మృతదేహాన్ని పరిశీలిస్తున్న ఎస్సై రామారావు (ఇన్‌సెట్‌లో మృతుడు హన్మంత్‌రావు ఫైల్)

సిర్పూర్(యూ): మండలంలోని నేట్నూర్ ఎంపీటీసీ ఉర్వేత హన్మంత్‌రావు(60) ఆదివారం ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. ఎస్సై రామారావు కథనం ప్రకారం... నేట్నూర్ పంచాయితీ పరిధిలోని కొడ్డిగూడ గ్రామానికి చెందిన ఎంపీటీసీ ఉర్వేత హన్మంత్‌రావు రాత్రి తన గదిలో నిద్రించాడు. ఆదివారం ఉదయం గది తలుపులు తీయకపోవడంతో ఆయన కోడలు పలుమార్లు పిలిచింది. అనంతరం కిటికీలో నుంచి చూడగా గది లోపల హన్మంత్‌రావు ఉరి వేసుకుని వేలాడుతున్నాడు. కుటుంబీకులు తలుపులు పగలగొట్టి లోపలికి వెళ్లే సరికే మృతి చెంది ఉన్నాడు. కాగా హన్మంతరావు భార్య కొంత కాలంగా మతిస్థిమితం కోల్పోయింది. దీంతో కలత చెందిన ఆయన మద్యానికి బానిసయ్యాడు. మృతుడి కుమారుడు రోహిదాస్ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నాడు. బాధిత కుటుంబీకులను టీఆర్ఎస్ నాయకులు ఆత్రం భగవంతరావు, సర్పంచులు అర్క నాగోరావు, ఆత్రం ఓం ప్రకాష్, నాయకులు మెస్రం పొల్లాజీ, ధర్మారావు, భుజంగ్‌రావు, కో ఆప్షన్ సభ్యుడు షేక్ ఖలీల్‌లు పరామర్శించారు. ఈ సందర్భంగా గ్రంథాలయ చైర్మన్ కనక యాదవ్‌రావు మాట్లాడుతూ ఎంపీటీసీ ఉర్వేత హన్మంతరావు మృతి పార్టీకి తీరని లోటని తెలిపారు.

మొక్కలను నాటి పరిరక్షించాలి : ఎమ్మెల్యే కోవ లక్ష్మి



ఆసిఫాబాద్‌లో మొక్కలు నాటుతున్న ఎమ్మెల్యే కోవ లక్ష్మి, తదితరులు, కెరమెరిలో...

ఆసిఫాబాద్ : ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని పరిరక్షించుకోవాలని ఎమ్మెల్యే కోవలక్ష్మి పిలుపునిచ్చారు. ఆదివారం మండలంలోని అంకుశాపూర్‌లో హరితహరం కార్యక్రమంలో భాగంగా ఆమె మొక్కలను నాటారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణను హరితరాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణకు హరితహారం కార్యక్రమాన్ని చేపట్టారని తెలిపారు. జిల్లాలో మూడో విడత హరితహారంలో భాగంగా కోటి మొక్కలను నాటేందుకు లక్ష్యంగా నిర్ణయించామని తెలిపారు. అలాగే గ్రామంలో శ్మశాన వాటికకు ప్రహరీ గోడ నిర్మాణానికి రూ.5 లక్షల నిధులు మంజూరు చేస్తామని, నీటి వసతి కోసం బోరు ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఎం పీపీ తారాబాయి, పీఏసీఎస్ చైర్మన్ అలీబీన్ అహ్మద్, సర్పంచ్ కపూరీబాయి, టీఆర్ఎస్ నాయకులు ఇందూలాల్, పెంటు, సురేష్, ఎమ్మార్పీఎస్ నాయకులు రేగుంట కేశవరావు, యశోద, రాంచందర్, శంకర్, కళావతి, సుగణక్క, కమల, రాధ, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

● కెరమెరిలో...

కెరమెరి : మండల కేంద్రంలోని పంచాయతీ కార్యాలయంలో కో ఆప్షన్ మెంబర్ కుద్దుస్ అహ్మద్ ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ రెండు మొక్కలు నాటాలన్నారు. మొక్కలను నాటడంతో పాటు వాటిని సంరక్షించాలన్నారు. ఆయన వెంట కారోబార్ వెంకన్న, పంచాయతీ సిబ్బంది, గ్రామస్థులు ఉన్నారు.

కుక్కల దాడిలో ఇద్దరు బాలికలకు గాయాలు



కుక్కల దాడిలో గాయపడ్డ బాలిక

కౌటాల: మండల కేంద్రంలో ఆదివారం కుక్కల దాడిలో ఇద్దరు బాలికలకు గాయాలయ్యాయి. ఇంటి ముందు ఆడుకుంటున్న ఆవుల శైలజ, ఆదె రజితపై నాలుగు కుక్కలు దాడి చేసి వారిని లాక్కెళ్లే ప్రయత్నం చేశాయి. గమనించిన స్థానికులు కుక్కలను తరిమికొట్టారు. గాయపడ్డ శైలజ, రజితలను స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అనంతరం వైద్యుల సూచన మేరకు సిర్పూర్(టి) సామాజిక ఆసుపత్రికి తరలించారు. కాగా మండల కేంద్రంలో కుక్కలు అధికమయ్యాయని స్థానికులు భయాందోళనకు గురవుతున్నారు.

చికిత్స పొందుతూ ఒకరి మృతి



మృతి చెందిన కలీల్

జన్నారం(లక్షెట్టిపేట) : పట్టణంలోని సత్యసాయి నగర్‌కు చెందిన అబ్దుల్ కలీల్(40)చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందినట్లు ఎస్సై సమ్మయ్య తెలిపారు. మృతుడు ఊట్నూర్ చౌరస్తాలో చిరు వ్యాపారం చేస్తుండేవాడు. ఈ క్రమంలో ఈ నెల 16న ఉదయం చౌరస్తాకు వెళ్తుండగా భగవతి కళాశాల వద్ద ఎదురుగా వస్తున్న ద్విచక్ర వాహనం ఢీ కొనడంతో తీవ్ర గాయాలయ్యాయి. ఈ మేరకు బాధితుడిని లక్షెట్టిపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అనంతరం మెరుగైన వైద్యం కోసం కరీంనగర్‌కు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి మృతి చెందాడు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ఇందారం వినాయక వైన్స్‌లో చోరీ



సీసీ కెమెరాల పుటేజీల్లో దుండగుడు

జైపూర్ : మండల పరిధిలోని ఇందారం గ్రామంలో గల వినాయక వైన్స్‌లో శనివారం రాత్రి గుర్తు తెలియని దుండగులు చోరీకి పాల్పడ్డారు. క్యాష్ కౌంటర్‌లో ఉన్న 5 వేల నగదుతో పాటు బీర్లు, బ్రాందీ, విస్కీ బాటిళ్లు తీసుకెళ్లినట్లు వైన్స్ సెల్స్‌మెన్ వెంకన్న తెలిపాడు. దుండగులు వైన్ షాప్ పై కప్పు రేకులను తొలగించి లోపలికి ప్రవేశించారు. ఆదివారం ఉదయం సిబ్బంది షెటర్ తీయగా పైకప్పు రేకులు తొలగించి ఉన్నాయి. ఈ మేరకు పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు సీసీ కెమెరాల పుటేజీలను పరిశీలించి దుండగులను గుర్తించేందుకు యత్నిస్తున్నారు.

మాజీ మంత్రి భీంరావు విగ్రహ ప్రతిష్ఠాపనకు భూమి పూజ

ఆసిఫాబాద్ రూరల్: ఆదివాసీల ఆరాధ్యదైవం, మాజీ మంత్రి కోట్నాక భీంరావు విగ్రహ ప్రతిష్ఠాపనకు ఆదివారం ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవ లక్ష్మి భూమి పూజ నిర్వహించారు. ఆసిఫాబాద్ పట్టణంలోని బూబ్లీ మార్కెట్‌కు వెళ్లె దారిలో విగ్రహాన్ని ప్రతిష్టించేందుకు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ ప్రాంతం నుంచి మొట్ట మొదటి పట్టభద్రుడైన కోట్నాక భీంరావు విగ్రహాన్ని జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేయడం అభినందనీయమని చెప్పారు. ఈ నెల 29న భీంరావు వర్ధంతి రోజున విగ్రహాన్ని ప్రతిష్ఠించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ తారాబాయి, సింగిల్ విండో చైర్మన్ అలీబీన్ అహ్మద్, పట్టణాధ్యక్షుడు అబ్దుల్లా బీన్ అహ్మద్, గిరిజన నాయకుడు అర్జుమాస్టర్, కిషన్‌రావు, సుధాకర్, వెంకట్రావు, సిడాం శంకర్ పాల్గొన్నారు.

పోచమ్మ ఆలయంలో పూజలు


ఆలయంలో పూజలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే దంపతులు

కాగజ్‌నగర్ రూరల్: మండలంలోని గన్నారంలో నూతనంగా నిర్మించిన పోచమ్మ ఆలయాన్ని ఆదివారం ఎమ్మెల్యే కోనేరు కోనప్ప దంపతులు ప్రారంభించి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారికి ఎమ్మెల్యే దంపతులు సంప్రదాయబద్ధంగా పట్టువస్త్రాలను సమర్పించారు. అనంతరం వేదపండితుల మంత్రోచ్ఛారణల మధ్య ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఎన్నో ఏళ్లుగా ఆలయం శిథిలావస్థలో ఉండంతో ఎమ్మెల్యే ఆలయాన్ని పునర్మించినట్లు సర్పంచు పుల్యానాయక్ తెలిపారు. ఈ సందర్భంగా అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలో హరితహారం కార్యక్రమంలో భాగంగా పోలీసులతో కలిసి మొక్కలు నాటారు. కార్యక్రమంలో ఎంపీటీసీ గజ్జి వాసుదేవ్, నాయకులు చీపురుశెట్టి శంకర్, రూరల్ సీఐ ప్రసాద్‌రావు, ఈసుగాం ఎస్సై సుధాకర్, గ్రామస్థులు పాల్గొన్నారు.

నేడు శాంతి కమిటీ సమావేశం

కాగజ్‌నగర్: కాగజ్‌నగర్ పట్టణంలోని సంతోష్ ఫంక్షన్ హాలులో సోమవారం ఉదయం 11 గంటలకు శాంతి కమిటీ సమావేశం నిర్వహిస్తున్నట్టు సీఐ వెంకటేశ్వర్లు తెలిపారు. సమావేశానికి మేధావులు, స్థానికులు వినాయక మండలుల నాయకలు తప్పనిసరిగా హాజరు కావాలని ఆయన పేర్కొన్నారు.

పొలాల అమావాస్య సందడి


జైనూర్‌లో ఏర్పాటు చేసిన పశువుల అలంకరణ వస్తువుల దుకాణాలు

జైనూర్: మండల కేంద్రంలో ఆదివారం పొలాల అమావాస్య సందడి కనిపించింది. సోమవారం పండుగ నిర్వహించుకునేందుకు రైతులు, మారుమూల గ్రామాల నుంచి పెద్ద ఎత్తున మండల కేంద్రానికి వివిధ వస్తువుల కొనుగోలు కోసం తరలి వచ్చారు. పండుగ రోజున ఎడ్ల జతలను అలంకరించేందుకు రంగులు వివిధ రకాల తోరణాలు కొనుగోలు చేశారు. దీంతో పాటు తినుబండరాలు, నిత్యావసర సరుకులు కొనుగోలు చేసి తమ తమ గ్రామాలకు తరలి వెళ్లారు. కిరాణ, ఇతర దుకాణాలు ప్రజలతో కిక్కిరిసి పోయాయి. కాగా రైతులు ఎడ్ల జతలను శుభ్రం చేసి వాటికి పూజలు నిర్వహిచారు.

సిర్పూర్(యూ)లో...

సిర్పూర్(యూ) : మండలంలో సోమవారం రైతులు పోలాల అమావాస్య పండగను జరుపుకోనున్నారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లోన్ని ఆలయాలను అలంకరిస్తున్నారు. పండుగ రోజున రైతులు బసవన్నలను అలకరంచి ఆలయాల్లో ప్రదక్షిణలు చేయిస్తారు. ఎద్దులను అలంకరించడనికి అన్నదాతలు ఆదివారం వివిధ రకాల వస్తువులు కొనుగోలు చేస్తున్నారు. ఈ మేరకు మండల కేంద్రంలో సందడి నెలకొంది.

ప్రయాణ ప్రాంగణం లేక పాట్లు

● పట్టించుకోని అధికారులు ● అవస్థలు పడుతున్న ప్రయాణికులు


బస్సు కోసం రోడ్డుపై వేచి ఉన్న ప్రయాణికులు

మండల కేంద్రంలో ప్రయాణ ప్రాంగణం లేక పోవడంతో ప్రయాణికులు అవస్థలు పడుతున్నారు. అయినప్పటికీ అధికారులు, ప్రజాప్రతినిధులు ఈ దిశగా చర్యలు చేపట్టడం లేదు. బెజ్జూరులో బస్టాండు నిర్మాణం చేపట్టాలని పదేళ్లుగా స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నప్పటికీ ప్రతి పాదనలకే పరిమితమైంది. దీంతో వివిధ గ్రామాలకు వెళ్లి వచ్చే ప్రయాణికులు చెట్ల కింద, హోటళ్ల వద్ద బస్సుల కోసం వేచి ఉంటున్నారు.

బెజ్జూరు : మండల కేంద్రానికి నిత్యం వివిధ మార్గాల్లో 30 వరకు బస్సు సర్వీసులు రాక, పోకలు సాగిస్తుంటాయి. వివిధ పనుల కోసం గ్రామ స్థులు బెజ్జూరు నుంచి కౌటాల, సిర్పూర్(టి), కాగజ్‌నగర్ తదితర ప్రాంతాలకు వెళ్లి వస్తుంటారు. కాగా మండల కేంద్రంలో బస్టాండు నిర్మాణం కోసం 2007లో అప్పటి ఎంపీ మధుసూదన్‌రెడ్డి రూ.3 లక్షల వ్యయంతో బస్టాండు నిర్మాణానికి భూమి పూజ నిర్వహించారు. అనంతరం జరిగిన ఉప ఎన్నికల్లో ఆయన ఓటమి పాలు కావడంతో వచ్చిన నిధులు సైతం వెనక్కి మళ్లాయి. అప్పటి నుంచి ఇప్పటి వరకు కనీసం బస్టాండు నిర్మాణానికి ఎవరూ చొరవ చూపడం లేదు. దీంతో ప్రయాణికులు బస్టాండు లేక అష్టకష్టాలు పడుతున్నారు. అయినప్పటికీ అధికారులు, ప్రజాప్రతినిధుల్లో చలనం రావడం లేదు. ఈ ప్రాంతంలో నడిచే ఆర్టీసీ బస్సు సర్వీసులకు అధిక ఆదాయం సమకూరుతున్నప్పటికీ ఆర్టీసీ అధికారులు సైతం బస్టాండు నిర్మాణానికి చొరవ చూపడం లేదని స్థానికులు వాపోతున్నారు. ఇటీవల ఆర్టీసీ ఉన్నతాధికారులు బస్టాండు నిర్మాణానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినప్పటికీ ఆచరణకు నోచుకోవడం లేదు.

బస్టాండు నిర్మాణానికి చర్యలు తీసుకోవాలి..

- గడ్డం శ్రీనివాస్, బెజ్జూరు



బెజ్జూరులో బస్టాండు నిర్మాణం కోసం అధికారులు చర్యలు తీసుకోవాలి. బస్టాండు లేని కారణంగా వివిధ గ్రామాలకు వెళ్లి వచ్చే ప్రజలు చెట్ల కింద హోటళ్ల వద్ద బస్సుల కోసం వేచి చూస్తు ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు స్పందించి బస్టాండు నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలి.

చిన్న పిల్లల తల్లులు గోస పడుతున్నారు...

- ఎలాది సంతోష్, బెజ్జూరు



చిన్న పిల్లల తల్లులు బస్టాండు లేని కారణంగా రోడ్డుపై నిలబడి గోస పడుతున్నారు. వర్షం కురిసినప్పుడల్లా దుకాణాలు హోటళ్లను ఆశ్రయించాల్సి వస్తుండడంతో వ్యాపారులు సైతం కసురుకుంటున్నారు. ఇప్పటికైనా అధికారులు, నాయకులు స్పందించి బస్టాండు నిర్మాణం చేపట్టాలి.

'కొత్త జిల్లాల ప్రకారమే డీఎస్సీ నిర్వహించాలి'


మాట్లాడుతున్న డీఎస్సీ అభ్యర్థులు

చింతలమానెపల్లి : కొత్త జిల్లాల ప్రకారమే డీఎస్సీ నిర్వహించాలని మండల డీఎస్సీ అభ్యర్థులు, విద్యావలంటీర్లు డిమాండ్ చేశారు. ఆదివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం త్వరలో నిర్వహించే డీఎస్సీని కొత్త జిల్లాల ప్రకారమే నిర్వహించి వెనకబడిన, సరిహద్దు అభ్యర్థులందరికి న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. అలాగే విద్యావలంటీర్లకు మార్చి, ఏప్రిల్, జూన్, జూలై నెలల వేతనాలను వెంటనే చెల్లించాని డిమాండ్ చేశారు. ఈ విషయంలో స్థానిక ప్రజాప్రతినిధులు ప్రత్యేక చొరవ తీసుకుని తమకు న్యాయం చేయాలన్నారు. అనంతరం డీఎస్సీ అభ్యర్థుల మండల కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా మెట్టుపల్లి పురుషోత్తమచారి, ప్రధాన కార్యదర్శిగా ఎల్ములె వెంకన్న, గౌరవ అధ్యక్షుడిగా రత్నం పాపయ్య, భీంకారి మల్లికార్జున్, కోశాధికారిగా కాంటె విజయ్‌కుమార్, సహాయ కార్యదర్శిగా బొటపల్లి సత్యనారాయణ, సలహాదారులుగా దోబె రవి, కృష్ణ, బోజప్ప, కార్యవర్గ సభ్యులుగా భీంకారి వినోద్, అన్నారావ్, స్వప్న, శైలజ తదితరులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

సాయిబాబా ఆలయంలో భజన


ఆలయంలో భజన నిర్వహిస్తున్న భక్తులు

కాగజ్‌నగర్ టౌన్: కాగజ్‌నగర్ పట్టణంలోని సాయిబాబా ఆలయంలో ఆదివారం ప్రత్యేక భజన నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ సత్యసాయిబాబా కమిటీ నాయకులు వెంకటరావు, జనార్దన్ మాట్లాడుతూ సత్యసాయిబాబా 92వ జయంతిని పురస్కరించుకొన ని త్య సంచార భజనలు చేయనున్నట్టు తెలిపారు. ఈ భజనలు వచ్చే నెల 19వ తేదీ వరకు కొనసాగుతాయని చెప్పారు. ఈ అవకాశాన్ని భక్తులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమాల్లో యువజన సమన్వయకర్త సతీష్, సమితి భజన మండలి కన్వీనర్లు సేవా సభ్రదళా సభ్యులు సంతోష్, శివ, రాజేశ్వర్, శ్రీధర్, వెంకటేష్, మహిళా సభ్యులు పాల్గొన్నారు.

హలో.. హలో..

కాగజ్‌నగర్
మండల అధికారుల సెల్ నంబర్లు

రెవెన్యూ కార్యాలయం	08738-238172
ఎంపీడీఓ కార్యాలయం	08738-238109
సబ్ ట్రెజరరీ కార్యాలయం	08738-238745
ఎక్సైజ్ కార్యాలయం	08738-238139
అటవీ శాఖ కార్యాలయం	08738-238083
అటవీ డివిజన్ కార్పొరేషన్	08738-238136
ట్రాన్సుకో	08738-238014
ఈ-సేవ	08738-235949
ఎస్‌డీఓటి	08738-238099
తంతి తపాల	08738-238013
వ్యవసాయ మార్కెట్ కమిటీ	08738-238090
డివిజనల్ పోలీసు కార్యాలయం	08738-238144
సర్కిల్ కార్యాలయం	08738-238777
పోలీసు స్టేషన్	08738-238033
ఆంధ్రాబ్యాంకు	08738-238008
ఆంధ్రాబ్యాంకు(కోసిని)	08738-238168
దక్కన్ గ్రామీణ బ్యాంకు	08738-238181
దక్కన్ గ్రామీణ బ్యాంకు పెట్రోల్ పంపు	08738-236181
ఏడీసీసీ బ్యాంకు	08738-238124
రైల్వే ఎంక్వైరీ	08738-238717, 139
బస్టాండు	7382925039

సినిమా గైడ్
కాగజ్‌నగర్
వెంకటరమణ : జయ జానకి నాయక

మెరుగైన వేతన ఒప్పందం సాధించాలి



సమావేశంలో మాట్లాడుతున్న టీబీజీకేఎస్ రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసరావు

• టీబీజీకేఎస్ రాష్ట్రకార్యదర్శి శ్రీనివాసరావు

రెబ్బెన: జాతీయ కార్మిక సంఘాలు పదోవేతన ఒప్పందం ద్వారా మెరుగైనా పెరుగుదలను సాధించాలని టీబీజీకేఎస్ రాష్ట్ర కార్యదర్శి ఎం.శ్రీనివాసరావు సూచించారు. ఆదివారం గోలేటిటౌన్‌షిప్‌లోని టీబీజీకేఎస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పదోవేతన ఒప్పందం ద్వారా 50 శాతం పెరుగుదలను సాధిస్తామని చెప్పిన జాతీయ కార్మిక సంఘాల నాయకులు శనివారం జరిగిన చర్చలలో 21 శాతం వేతన ఒప్పందంతో సం తృప్తి చెందడం కార్మికులను మోసగించడమే అన్నారు. అలవెన్సులను సైతం 10 శాతానికి తగ్గకుండా చూసుకోవాలన్నారు. మారుతున్నా ధరల పెరుగుదలకు అనుగుణంగా వేతన ఒప్పందాన్ని సాధించాల్సిన జాతీయ సంఘాలు నామమాత్రపు పెరుగుదలతో కార్మికులకు అన్యాయం చేయకూడదని హితువు పలికారు. రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగులకు 45 శాతం వేతనాలను పెంచిందని గుర్త చేశారు. కాగా సింగరేణిలో పని చేస్తున్నా కార్మికులకు 50శాతం పెరుగుదల ఎంతో అవసరం అన్నారు. ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని జాతీయ కార్మిక సంఘాలు నామమాత్రపు పెరుగుదలపై సంతృప్తి చెంది కార్మికులను తప్పుదారి పట్టించకూడదని చెప్పారు. వేతన పెరుగుదల కోసం అవసరమనుకుంటే జాతీయ సంఘాలు చేపట్టే పోరాటాలకు టీబీజీకేఎస్ కూడా కలిసి వస్తుందన్నారు సింగరేణికి గత వార్షిక సంవత్సరంలో వచ్చిన 395 కోట్ల లాభాల నుంచి కార్మికులకు 25 శాతం వాట తీసుకురావడానికి టీబీజీకేఎస్ కృషి చేస్తుందన్నారు. సమావేశంలో టీబీజీకేఎస్ ఏరియా ఉపాధ్యక్షుడు ఎన్.సదాశివ్, రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి ఎ.శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సమాచారం..

లబ్ధిదారుల ఎంపికకు రేపు గ్రామసభలు

తిర్యాణి : ఎస్సీ రుణాల కోసం దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుల ఎంపిక కోసం మంగళవారం గ్రామసభలు నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ రఫీక్ అహ్మద్ ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఉదయం 10.30 గంటలకు సుంగాపూర్, 12 గంటలకు గడలపల్లిలో, మధ్యాహ్నం 2 గంటలకు తిర్యాణిలో, సాయంత్రం 4 గంటలు గంభీరావుపేట గ్రామంలో గ్రామసభలు నిర్వహించనున్నట్లు తెలిపారు.

24లోగా దరఖాస్తు చేసుకోవాలి

ఆసిఫాబాద్: అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీలో డిగ్రీ, పీజీ కోర్సుల్లో ప్రవేశ పొందగోరే అభ్యర్థులు 24వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని ఆసిఫాబాద్ ప్రభుత్వ జూనియర్ కళాశాల బీఆర్ఏఓయూ అధ్యాయన కేంద్రం కో ఆర్డినేటర్ నాయని శ్రీనివాస్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. డిగ్రీలో బీఏ, బీకాం, బీఎస్సీ, పీసీలో ఎంఏ, ఎంకాం, ఎంఎస్సీ, ఎంబీఏలతో పాటు సర్టిఫికెట్ కోర్సులకు అడ్మిషన్లు జరుగుతున్నాయని పేర్కొన్నారు.

‘గ్రామోత్సవాన్ని జయప్రదం చేయండి’

ఆసిఫాబాద్ రూరల్: తిర్యాణి మండలం గిన్నెధరిలో నవంబర్‌లో నిర్వహించే జాతీయ స్థాయి గ్రామోత్సవాన్ని విజయవంతం చేయాలని గిరిజన సంఘం జాతీయ నాయకుడు సిడాం అర్జు, జిల్లా సర్‌మేడి అధ్యక్షుడు కోట్నాక కిషన్‌రావు, ప్రధాన సంఘ్ జిల్లా అధ్యక్షుడు పెందూర్ సుధాకర్ విజ్ఞప్తి చేశారు. ఆదివారం గ్రామోత్సవానికి సంబంధించిన కరపత్రాలను విడుదల చేశారు. కార్యక్రమంలో గోండ్వానా జిల్లా అధ్యక్షుడు సోయం చిన్నయ్య, గిరిజన ఐక్యవేదిక జిల్లా అధ్యక్షుడు పెందూర్ ధర్ము, ఏటీప ప్రధాన కార్యదర్శి కోట్నాక వెంకట్రావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఆత్రం భగవంతరావు పాల్గొన్నారు.

బదిలీపై వెళ్తున్న సీఐకి ఘన సన్మానం



సీఐ రవికుమార్‌ను సన్మానిస్తున్న పోలీస్ సిబ్బంది

లింగాపూర్: జైనూర్ సీఐ రవికుమార్ బదిలీపై వెళ్తుండడంతో ఆయనను లింగాపూర్ పోలీసుల ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సీఐ రవి కుమార్ మాట్లాడుతూ ఉద్యోగ రీత్యా బదిలీలు సహజమేనని అన్నారు. పోలీసులు ఎల్లవేళలా ప్రజల సేవలకు, సంరక్షణకు విధులు నిర్వహిస్తారని చెప్పారు. జైనూర్ సర్కిల్‌లో రెండు సంవత్సరాలకు పైగా పని చేయడం సంతృప్తినిచ్చిందన్నారు. ఏజెన్సీ ప్రాంతంలో గిరిజనులతో కలిసి పని చేయడం సంతోషంగా ఉందని తెలిపారు. ఇక్కడికి వచ్చిన రోజుల్లో పూర్తిగా అటవీ ప్రాంతం ఉండడంతో కొంత కంగారుగా అనిపించిందన్నారు. అయితే ఇక్కడి గిరిజనులతో కలిసి పోయి తరువాత ఆనందంగా కాలం సాగిపోయిందని చెప్పారు. ఇక్కడి ప్రజలను విడిచి కరీంనగర్‌కు బదిలీపై వెళ్తున్నట్లు పేర్కొన్నారు. అనంతరం కాగజ్‌నగర్ నుంచి బదిలీపై వచ్చిన సీఐ నాగేందర్‌కు స్వాగతం పలికారు. కార్యక్రమంలో ఎస్సై తిరుపతి, సిర్పూర్(యూ) ఎస్సై రామారావు, ఎంపీటీసీ గౌరిబాయి, గుణవంతరావు, గోవింద్ రావు, సర్పంచ్ సత్తుబాయి, సంతోష్, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రశాంతంగా ఎన్ఐఓఎస్ పరీక్ష

ఆసిఫాబాద్ రూరల్/లింగాపూర్/ కెరమెరి/వాంకిడి/జైనూర్

ఆసిఫాబాద్ డివిజన్‌లోని ఆయా మండలాల్లో ఆదివారం సాక్షర భారత్ ఆధ్వర్యంలో వయోజనులకు నిర్వహించిన ఎన్ఐఓఎస్ పరీక్ష ప్రశాంతంగా ముగిసింది. ఆసిఫాబాద్ మండల వ్యాప్తంగా 240 మందికి గానూ 228 మంది పరీక్షకు హాజరయ్యారు పరీక్షా కేంద్రాలను రాష్ట్ర పరిశీలకులు సురేందర్, శ్యామల పరిశీలించారు. వారి వెంట ఏపీఓ శ్రీనివాస్‌రెడ్డి, మండల కో ఆర్డినేటర్ ప్రతాప్‌లు ఉన్నారు. **లింగాపూర్** మండలంలోని కొత్తపల్లి, మామిడిపల్లి, లింగాపూర్, చోర్‌పల్లి గ్రామాల్లో 197 మంది పరీక్షలు రాశారు. మండల ఉపాధ్యక్షుడు జాదవ్ గణపత్ పరీక్షలను ప్రారంభించారు. పరీక్షలు రాసిన వారికి ఏబీసీ గ్రేడ్ సర్టిఫికెట్లు అందజేయనున్నామని ఎంసీఓ ప్రకాష్ తెలిపారు. **కెరమెరి** మండలంలో కేస్లాగూడ గ్రామంలో నిర్వహించిన ఎన్ఐఓస్ పరీక్షను రాష్ట్ర పరిశీలకురాలు శ్యామల పరిశీలించారు. మండల వ్యాప్తంగా 260 మంది దరఖాస్తు చేసుకోగా 240 మంది హాజరైనట్లు సాక్షర భారత్ మండల కో ఆర్డినేటర్ రాథోడ్ విఠల్ తెలిపారు. కార్యక్రమంలో ఏపీఓ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. **వాంకిడి** మండలంలో 155 మంది వయోజనులు పరీక్షకు హాజరైనట్లు మండల సాక్షర భారత్ కో ఆర్డినేటర్ సుధాకర్ తెలిపారు. **జైనూర్** మండలంలో 176 మంది వయోజనులు పరీక్షలు రాశారు. పరీక్ష కేంద్రాలను పరిశీలకులు శ్యామల, శ్రీనివాస్ సందర్శించారు. సాక్షర్ భారత్ జిల్లా ఇన్‌చార్జి శ్రీనివాస్‌రెడ్డి కేంద్రాలను తనిఖీ చేశారు. పరీక్షలో ఉత్తీర్ణులైనవారికి ఏబీసీ గ్రేడులు కేటాయించనున్నామని మండల కో-ఆర్డినేటర్ జాదవ్ రవీందర్ తెలిపారు.



ఆసిఫాబాద్‌లో పరీక్ష రాస్తున్న వయోజనులు

గణేశ్ ఉత్సవాలను సామరస్యంగా నిర్వహించుకోవాలి : సీఐ నాగేందర్

జైనూర్: గణేశ్ ఉత్సవాలను సామర్యంగా జరుపుకోవాలని జైనూర్ సీఐ నాగేందర్ సూచించారు. ఆదివారం స్థానిక పోలీస్ స్టేషన్ ఆవరణలో ఏర్పాటు చేసిన శాంతికమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ ఏడాది సైతం గణేశ్ ఉత్సవాలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలన్నారు. ఈ ఉత్సవాలను భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలన్నారు. ఇతరులకు ఎలాంటి ఇబ్బంది కలిగించకుండా మండలుల నాయకులు, శాంతి కమిటీ సభ్యులు వ్యవహరించాలని సూచించారు. దీంతో పాటు గణేశ్ నిమజ్జనం రోజున భక్తి పారవశ్యంతో జరపాలన్నారు. ఇందుకు గాను ప్రత్యేక పోలీసు బలగాలను పర్యవేక్షణ కోసం ఏర్పాటు చేస్తామని చెప్పారు. అదే విధంగా శాంతి కమిటీ సభ్యుల అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఏఎస్సై రాంధన్, సభ్యులు ఫాజిల్, ఉత్తం, రమేష్, గోపాల్, భుట్టో, అబుతాలీబ్, చాంద్, మండల కో ఆప్షన్ సభ్యులు సుబూర్‌ఖాన్, కొడప హన్నుపటేల్, మాజీ ఎంపీపీ కొడప ధర్మారావు తదితరులు పాల్గొన్నారు.

‘పండుగలను శాంతియుతంగా నిర్వహించుకోవాలి’

వాంకిడి: పండుగలను శాంతియుతంగా నిర్వహించుకోవాలని సీఐ శ్రీనివాస్ అన్నారు. ఆదివారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో పీస్ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ వినాయక చవతి, బక్రీద్ పండుగలు మతసామరస్యానికి ప్రతీకగా నిలుస్తాయని చెప్పారు. ప్రజలు అందరు కలిసి మెలిసి జరుపుకోవాలన్నారు. వినాయక మండపాల వద్ద ఏర్పాటు చేసే విద్యుత్ అలంకరణలతో ప్రమాదాలు జరుగకుండా చూడాలని సూచించారు. ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాన్నారు. కార్యక్రమంలో ఎస్సై తుకారాంతో పాటు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

బీజేపీలో పలువురి చేరిక



కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న బీజేపీ మండలాధ్యక్షుడు విశాల్

ఆసిఫాబాద్: పట్టణానికి చెందిన పలువురు ఆదివారం బీజేపీలో చేరారు. పట్టణంలోని బీజేపీ కార్యాలయంలో వారికి పార్టీ మండలాధ్యక్షుడు కాంద్రె విశాల్ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెడుతున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలకు ప్రజలు ఆకర్షితులై పార్టీలో చేరుతున్నారని చెప్పారు. ప్రధాని నిరుపేదల కోసం ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారని తెలిపారు. 2019లో తెలంగాణలో బీజేపీ విజయం సాధిస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో నాయకులు సాయికృష్ణ, గణపతి, రాజన్న, నిర్మల, మొండన్న, రాజ్‌కుమార్, సోనేరావు, నాగరాజు, కార్తీక్ పాల్గొన్నారు.

ఘనంగా రాజీవ్ గాంధి జయంతి

వాంకిడి: మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ జయంతిని ఆదివారం మండల కేంద్రంలో కాంగ్రెస్ యూత్ నాయకులు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. స్థానిక ప్రభుత్వ వైద్యశాలలో రోగులను పండ్లు పంపిణీ చేశారు. దేశ ప్రధానిగా రాజీవ్‌గాంధీ చేసిన సేవలను ఈ సందర్భంగా పలువురు కొనియాడారు. కార్యక్రమంలో యూత్ నాయకులు గుర్నులే నారాయణ, షఫిక్, ఇర్ఫాన్ తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన యోగా శిబిరం

వాంకిడి: మండల కేంద్రంలోని ఎస్సీ బాలుర వసతి గృహంలో పతాంజలి యోగ్ పీఠ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న యోగా శిబిరం ఆదివారం ముగిసింది. అయిదు రోజులుగా విద్యార్థులకు యోగాపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా యోగా శిక్షకుడు దొడ్డాజీ మాట్లాడుతూ విద్యార్థులు యోగా చేస్తూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు.

దినఫలాలు

అదృష్టసంఖ్యలు : 2, 3



మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): విద్యా విషయాల్లో ఆటంకాలు ఎదురవుతాయి. ప్రేమ బెడిసికొట్టే అవకాశం ఉంది. సృజనాత్మకంగా వ్యవహరించి లక్ష్యాలు సాధిస్తారు. పొదుపు పథకాలు, పెట్టుబడుల విషయంలో ఆచితూచి ముందడుగు వేయండి.



వృషభరాశి: (ఏప్రిల్21-మే20): కుటుంబ వ్యవహారాలు మనస్తాపం కలిగిస్తాయి. బదిలీ ప్రయత్నాలు ఫలించకపోవచ్చు. కార్యాలయంలో కొంత అసౌకర్యానికి గురవుతారు. వాయిదా పడుతున్న పనులు పట్టుదలతో పూర్తి చేస్తారు.



మిథునరాశి: (మే21-జూన్21): విద్యార్థులు లక్ష్య సాధనకు పట్టుదలతో కృషి చేయాల్సి ఉంటుంది. వాహనాల కారణంగా అసౌకర్యానికి గురవుతాయి. రిప్రజెంటేటివ్‌లు, ఏజెంట్లకు శ్రమాధిక్యం. సమావేశాల్లో మాటపడాల్సి వస్తుంది.



కర్కాటకరాశి: (జూన్22-జూలై23): బ్యాంకులు, ఆర్థిక సంస్థలతో పనులకు అటంకాలు కలిగే అవకాశం ఉంది. డిపాజిట్లపై మంచి ప్రతిఫలం అందుకుంటారు. రుణప్రయత్నాలు ఫలించకపోవచ్చు. ఖర్చులు అదుపులో పెట్టుకోవాలి.



సింహరాశి: (జూలై24-ఆగస్ట్23): మనసును ఏదో వెలితి బాధిస్తుంది. చేపట్టిన పనులకు ఆటంకాలు ఎదురువుతాయి. కొత్తగా చేపట్టే పనుల ప్రారంభాన్ని వాయిదా వేయండి. అన్ని విషయాల్లో శ్రమాధిక్యం తప్పకపోవచ్చు.



కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): ఉన్నత విద్య, విదేశీ వ్యవహారాల్లో అవాంతరాలు ఎదురవుతాయి. దీర్ఘకాలంగా వాయిదా పడుతున్న పనులు పట్టుదలతో పూర్తి చేస్తారు. రహస్య సమాచారం అందుకుంటారు.



తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): మ్యూచువల్ ఫండ్స్, బ్యాంక్ డిపాజిట్లు, పొదుపు పథకాల వ్యవహారాలకు అనుకూల సమయం కాదు. సన్నిహితుల సహకారంతో ఆర్థికపరమైన లక్ష్యాలు సాధిస్తారు. స్నేహానుబంధాలు బలపడతాయి.



వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): ఉద్యోగ, వ్యాపారాల్లో అనుకోని చికాకులు ఎదురవుతాయి. పెద్దల ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపించాలి. గౌరవ, ప్రతిష్ఠలకు భంగం కలిగే అవకాశం ఉంది. సంకల్ప సాధనకు పట్టుదలతో కృషి చేస్తారు.



ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): ప్రణాళిక లోపించడం వల్ల లక్ష్యాలు సాధించలేకపోతారు. న్యాయపరమైన వివాదాలకు ఆస్కారం ఉంది. సమావేశాలు, చర్చలు, వ్యూహరచనలకు అనుకూలం. విద్యార్థులకు శుభప్రదం.



మకరరాశి(డిసెంబర్22-జనవరి21): ఆస్పత్రులు, బ్యాంకులు, చిట్‌ఫండ్‌లు, మ్యూచ్యువల్ ఫండ్ రంగాల వారికి ఆర్థికంగా నిరుత్సాహకరం. గ్రాట్యుటీ, బీమా, పింఛన్ వ్యవహారాలు కొలిక్కి వస్తాయి. బాధాకరమైన సమాచారం అందుకుంటారు.



కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): ఆర్థిక విషయాల్లో భాగస్వామి వైఖరి మనస్తాపం కలిగిస్తుంది. వేడుకల్లో ఖర్చులు అంచనాలు మించుతాయి. స్పెక్యులేషన్లు, పెట్టుబడుల్లో నష్టాలు తప్పకపోవచ్చు. సమావేశాల్లో కీలకపాత్ర పోషిస్తారు.



మీనరాశి:(ఫిబ్రవరి19మార్చి20): వ్యవసాయం, పరిశ్రమలు, హోటల్ రంగాల వారు లక్ష్య సాధనకు అధికంగా శ్రమించాలి. విందుల్లో పరిమితి పాటించాలి. ఇంటర్వ్యూలలో నిరాశ తప్పకపోవచ్చు. ఆస్పత్రులు సందర్శించాల్సి రావచ్చు.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

మానీళ్లు మాకే కావాలి..

- ఇతర ప్రాంతాలకు తరలిస్తే ఊరుకోం...
- కడెం నుంచి మంచిర్యాల వరకు చైతన్య పాదయాత్ర
- కేవీ ప్రతాప్, నైనాల గోవర్ధన్



సమావేశంలో మాట్లాడుతున్న నైనాల గోవర్ధన్

జన్నారం: మా నీళ్ల మాకే కావాలి... మా వనరులు మాకే కావాలి.. స్థానికంగా రైతులు అభివృద్ధి చెందితేనే మరో జిల్లా ప్రజల కోసం నీరు తరలించాలి అని ప్రాణహిత ప్రాజెక్టు పరిరక్షణ వేదిక కన్వీనర్ కేవీ ప్రతాప్, జల సాధన సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు నైనాల గోవర్ధన్ డిమాండ్ చేశారు. ఆదివారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో తెలంగాణ రాష్ట్రాన్ని ఆంధ్ర పాలకులు దోచుకున్నారని, నేడు బంగారు తెలంగాణ కోసం పాటుపడుతామంటూనే తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ తరువాత ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ను దోచి సిద్దిపేట, మెదక్ జిల్లాలను అభివృద్ధి పరిచేందుకు ముఖ్యమంత్రి కేసీఆర్, భారీ నీటిపారుదల శాఖ మంత్రి హరీశ్‌రావు కుట్రలు పన్నుతున్నారని ఆరోపించారు. రాష్ట్రంలో మిషన్ భగీరథ పేరిట ప్రజాధనాన్ని వృథా చేస్తున్నారే తప్పా ఏ గ్రామానికి నీరందించారని ప్రశ్నించారు.

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని కడెం ప్రాజెక్టులో 7 టీఎంసీల నీరుతోనే కడెం ప్రాజెక్టు నిండిపోతుందని, అందులో 3టీఎంసీల నీరు రైతాంగానికి కెనాల్ ద్వారా నీరందిస్తుందంటే మరో 3టీఎంసీల నీరు డెడ్ స్టోరేజిలో ఉండిపోతాయన్నారు. మిషన్ భగీరథ పేరిట ఉన్న నీటిని తరలిస్తే రైతాంగానికి ఆఖరి దశలో ఉన్న పంటకు ఏ విధంగా నీరు అందిస్తారని ప్రశ్నించారు. కడెం ప్రాజెక్టు లేక వరద నీటిని ఎప్పటికప్పుడు ప్రతీ ఏడు సుమారు 10 టీఎంసీల నీటిని గోదావరికి వదిలి ఎల్లంపల్లి ప్రాజెక్టును నింపుతున్నారని, ఈ ఎల్లంపల్లి ప్రాజెక్టును నింపుకొని మెదక్ జిల్లాకు లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా పంపుకుంటున్నారని, ఇక్కడి నీరు ఇక్కడి రైతాంగానికి అందిన తరువాతే మెదక్, సిద్దిపేట జిల్లాలకు పంపుకోవాలన్నారు. స్థానికంగా ఉన్న రైతాంగం నోట్లో మట్టి కొట్టి ఉన్న నీటిని దోచుకుపోవడం ఎంత వరకు సరైందని ధ్వజమెత్తారు. రాష్ట్రంలోని కాళేశ్వరం వరకు పూర్తి స్థాయిలో నీరు చేరాలంటే కేవలం ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని నదుల ద్వారా వెళ్లాలేగాని ఇక్కడి నీటిని దోచుకొని మెదక్, సిద్దిపేటలకు పంపడమేమిటని ప్రశ్నించారు. రాష్ట్ర వ్యాప్తంగా నాగార్జున సాగర్‌లో ప్రస్తుతానికి 9 టీఎంసీల నీరు, శ్రీశైలంలో 200 టీఎంసీలకుగాను కేవలం 20 టీఎం సీల నీరు, ఎస్‌ఆర్ ఎస్పీలో కేవలం 12 టీఎంసీల నీరు మాత్రమే ఉన్నాయని, ఈ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని కడెం ప్రాజెక్టులో 700 అడుగులకు గాను 693 అడుగుల నీరు ఉందని, ఈ నీటిని కెనాల్ ద్వారా విడుదల చేసి గోదావరిలో కలిపి ఎల్లంపల్లి నుంచి నీటిని దోచుకుపోవాలని చూస్తున్నారన్నారు. కడెం ప్రాజెక్టు నుంచి దండేపల్లి వరకు నీరందాలంటే కడెం ఆయకట్టుపైన అసంపూర్తిగా ఉన్న కుట్టీ ప్రాజెక్టు, మరో మూడు ప్రాజెక్టులను వెంటనే పూర్తి స్థాయిలో నిర్మించాలని, ఎల్లంపల్లి ప్రాజెక్టు నీటిని మంచిర్యాల వరకు రైతాంగానికి నీరు అందించిన తరువాతే మిగతా ప్రాంతాలకు నీటిని తరలించాలని డిమాండ్ చేశారు. దీని కోసం త్వరలోనే కడెం నుంచి మంచిర్యాల వరకు ప్రజల సమక్షంలో రైతాంగంచే భారీ చైతన్య పాదయాత్ర నిర్వహించనున్నట్లు ఈ చైతన్య పాదయాత్రకు రాష్ట్రంలోని అన్ని వర్గాలవారు, అన్ని పార్టీల వారు ఏకమై తరలి రావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో స్థానిక రైతులు, వివిధ పార్టీల నాయకులు రాజశేఖర్, బెంజీమెన్, అల్లం లచ్చన్న, నరేష్, వెంకటరాజం, రాజన్న, అశోక్, లింగన్న, ప్రభుదాస్‌లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

సీపీఎస్ రద్దు కోరుతూ తపస్ ర్యాలీ



మంచిర్యాలలో ర్యాలీ నిర్వహిస్తున్న తపస్ నాయకులు

మంచిర్యాల టౌన్: ఉద్యోగ ఉపాధ్యాయులకు కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానం రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (తపస్) ఆధ్వర్యంలో ఆదివారం ర్యాలీ నిర్వహించారు. మంచిర్యాల జిల్లా కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాల నుంచి ఐబీ చౌరస్తా వరకు ర్యాలీ కొనసాగింది. ఈ సందర్భంగా నాయకులు సీపీఎస్ రద్దు చేయాలని ప్లకార్డులతో తమ నిరసనను తెలిపారు. ఈ సందర్భంగా తపస్ జిల్లా అధ్యక్షుడు పోగుల భూమయ్య మాట్లాడుతూ సీపీఎస్ విధానం లోపభూయిష్టంగా ఉందన్నారు. సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్నే అమలు చేయాలని, తక్షణమే ప్రభుత్వం చొరవ తీసుకొని ఆ దిశగా కృషి చేయాలని డిమాండ్ చే శారు. ఈ ర్యాలీకి సీపీఎస్ టీఈఏ జిల్లా అధ్యక్షుడు గాదె మహిపాల్, ప్రధాన కార్యదర్శి గోపాల్‌రెడ్డి మద్దతు పలుకగా తపస్ రాష్ట్ర కార్యదర్శి లక్ష్మినారాయణరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి బండి రమేష్, ఉపాధ్యక్షుడు శ్రీనివాస్‌రావు, నర్సయ్య, జిల్లా కార్యదర్శులు రాజమల్లు, ఆర్థిక కార్యదర్శి సమ్మయ్య, మీడియా కన్వీనర్ ఊడెం శ్రీనివాస్, వివిధ మండలాల అధ్యక్షులు, నాయకులు, టీడబ్ల్యూటీయూ నాయకులు, తదితరులు పాల్గొన్నారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి సీపీఎస్ రద్దు చేయాలని కోరుతూ వినతి పత్రం సమర్పించారు.

'విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం పోరాటం'

బెల్లంపల్లి టౌన్: రాష్ట్రంలో విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం ఏబీవీపీ ఆధ్వర్యంలో రాష్ట్రంలో పోరాట కార్యక్రమాలు చేపడుతున్నట్లు ఏబీవీపీ జాతీయ కార్యవర్గ సభ్యుడు మాసాడి బాబురావు తెలిపారు. ఏబీవీపీ ఉమ్మడి జిల్లా ముఖ్య కార్యకర్తల శిక్షణ శిబిరం బెల్లంపల్లిలోని మహేశ్వరి భవనంలో ముగిసింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీఆర్‌ఎస్ ప్రభుత్వం విద్యారంగం పట్ల నిర్లక్ష్యం వహిస్తుందని, ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయడంలో నిర్లక్ష్యం వహిస్తుందని ఆరోపించారు. అనంతరం పలు తీర్మాణాలను ఆమోదించారు. ఈ సమావేశంలో ఏబీవీపీ రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి రంజిత్‌కుమార్, వర్కింగ్ కమిటీ సభ్యుడు కృష్ణదేవరాయులు, జిల్లా ఏబీవీపీ అధ్యక్షుడు భరత్‌కుమార్, కన్వీనర్ అశ్విన్, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మురళి శ్రావణ్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

పెట్టుబడీదారుల కనుసన్నల్లో మార్కెట్ వ్యవస్థ

- జాతీయ ఉపాధ్యక్షుడు డీ వీ కృష్ణ





సమావేశంలో మాట్లాడుతున్న ఐఎఫ్‌టీయూ జాతీయ ఉపాధక్షుడు డీ వీ కృష్ణ, హాజరైన నాయకులు

నస్పూర్: పెట్టుబడీదారుల కనుసన్నల్లోనే మార్కెట్ వ్యవస్థ పూర్తిగా నడుస్తుందని, ఇలాంటి పరిస్థితుల కారణంగా అనేక సంక్షోభాలను, ఒడిదుడుకులను ఏదుర్కోవాల్సి వస్తోందని భారత కార్మిక సంఘాల సమాఖ్య (ఐఎఫ్‌టీయూ) జాతీయ ఉపాధ్యక్షుడు డీ వీ కృష్ణ అన్నారు. భారత కార్మిక సంఘాల సమాఖ్య (ఐఎఫ్‌టీయూ) రాష్ట్ర స్థాయి రాజకీయ శిక్షణ తరగతులు మంచిర్యాల జిల్లా నస్పూర్ మండలం సీసీసీ కార్నర్‌లోని మల్లారెడ్డి హాల్‌లో ఆదివారం ముగిసాయి. ముగింపు సమావేశానికి ఐఎఫ్‌టీయు రాష్ట్ర సహాయ కార్యదర్శి కె రాజన్న అధ్యక్షత వహించగా డీ వీ. కృష్ణ పాల్గొని మాట్లాడారు. పెట్టుబడిదారుల విధానాల కారణంగా అనేక సంక్షోభాలు తలెత్తాయని విమర్శించారు. మార్కెట్ విస్తరణ పేరిట ప్రపంచాన్నే కబళించాలనే దురాశ ఫలితమే నేటి సంక్షోభాలకు కారణాలన్నారు. గుత్తాధిపత్యం కారణంగా వ్యవస్థ ఆధ్వాన్నంగా మారిందన్నారు. బ్యాంకు, ద్రవ్య పెట్టుబడి కలిపి ఫైనాన్స్ పెట్టుబడిగా మారుతుందన్నారు. జాతీయ బ్యాంకుల ద్వారా 15 లక్షల కోట్ల రుణాలు తీసుకుని, చెల్లించలేని విధంగా మారయన్నారు.

ప్రజా సంపద, కార్మిక వర్గ శ్రమ దోపిడికి గురి చేస్తూ పెట్టుబడి దారులు కోట్లకు పడగలెత్తుతున్నారని విమర్శించారు. ముగింపు సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సూర్యం, రాష్ట్ర ఉపాధ్యక్షుడు శ్రీనివాస్, సంపత్, జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఎండి చాంద్‌పాషా, రాష్ట్ర నాయకులు ఎస్‌ఎల్ పద్మ, జిల్లా నాయకులు బ్రహ్మానందం, జాఫర్, దేవరాజ్, మైసూసింగ్, ప్రగతిశీల మహిళ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మంగ, జ్యోతిరాజకళ, శోభ, సుగుణ, అరుణోదయ కళాకారులు మల్లయ్య, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

నిర్మల్ జిల్లాలో ప్రొటోకాల్ దుమారం!

◆ మంత్రులు, ఎమ్మెల్యేలంతా సెగ్మెంట్‌లలోనే మకాం ◆ అవస్థలు పడుతున్న పోలీసు, రెవెన్యూ అధికారులు ◆ అప్పటికప్పుడే కార్యక్రమాల షెడ్యూల్



కొత్తగా ఏర్పాటైన నిర్మల్ జిల్లాలో వివిధ ప్రభుత్వ శాఖల ఉన్నతాధికారులు, అలాగే సంబంధిత శాఖల సిబ్బందికి ప్రొటోకాల్ వ్యవహారం తీవ్ర ఇబ్బందులను సృష్టిస్తోందంటున్నారు. మంత్రులు, సంబంధిత నియోజకవర్గాల ఎమ్మెల్యేలు అంతా తమ సెగ్మెంట్‌లకే పరిమితమైపోతుండడంతో అక్కడి ప్రభుత్వ అధికారులకు తలకు మించిన భారమవుతోందంటున్నారు. సెలవు రోజుల్లో కూడా అధికారులకు అమాత్యుల ప్రొటోకాల్ నిర్వహణ భారం తప్పడం లేదంటున్నారు. గతంలో మంత్రి గానీ, స్థానిక ఎమ్మెల్యే గానీ తమ తమ నియోజకవర్గాల్లో పరిమితంగా పర్యటించేవారు. అలాగే మంత్రులు సైతం రాష్ట్రమంతటా పర్యటించేవారు. అలాగే ఎమ్మెల్యేలు కూడా తమ ఇంటి వద్దనే ఉంటూ కార్యకలాపాలు చక్కదిద్దేవారు. కొత్తగా జిల్లాలు ఏర్పడడం దీనికి తోడుగా మంత్రులు, ఎమ్మెల్యేలు కేవలం తమ నియోజకవర్గాల పర్యట్నానకే అధిక ప్రాధాన్యమివ్వాలని, ఇతర సెగ్మెంట్‌ల విషయాల్లో తలదూర్చవద్దని సీఎం కేసీఆర్ స్వయంగా ఆదేశించడంతో గత పరిస్థితి మారిపోయింది. మంత్రులు మాత్రం అక్కడి ఎమ్మెల్యే ఆహ్వానం మేరకు మాత్రమే ఇతర సెగ్మెంట్‌లలో పర్యటించాల్సిన పరిస్థితి నెలకొంది. దీని కారణంగా మంత్రులు, ఎమ్మెల్యేలు కేవలం తమ సెగ్మెంట్‌లకే పరిమితమవుతూ విస్తృతంగా పర్యటిస్తున్నారు. మంత్రులు ఎమ్మెల్యేల విస్తృత పర్యటనలలో సంబంధిత అధికారులపై అదనపు భారం పడుతోంది. పర్యటనకు సంబందించిన ఏర్పాట్లు అలాగే కార్యక్రమాల్లో పాల్గొనడంతో తమ సాధారణ విధుల విషయంలో అధికారులు, సిబ్బంది సీరియస్‌గా దృష్టి సారించడం లేదంటున్నారు. మంత్రి గానీ, ఎమ్మెల్యే గానీ ఒక గ్రామ పర్యటనకు వస్తున్నాడంటే ఇక ఆ రోజంతా అన్ని శాఖల అధికారులు, సిబ్బంది అంతా అక్కడ మకాం వేయాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది. దీనికి తోడు కార్యక్రమ ఏర్పాట్లు, అమాత్యులకు భోజనం, ఇతర టీ, స్నాక్స్‌ల కోసం అయ్యే ఖర్చులు అధికారులు తమ జేబుల్లోంచి చెల్లించుకోవాల్సి వస్తుందంటున్నారు. ఇలా అర్థిక భారం, పని భారం క్రమంగా పెరిగిపోతుండడంతో నేతల పర్యటనలు అంటేనే అధికారులు జడుసుకుంటున్నారన్న విమర్శలున్నాయి.

● సెగ్మెంట్‌లకే పరిమితమవుతున్న నేతలు

ముఖ్యంగా నిర్మల్ జిల్లా కొత్తగా ఏర్పడడంతో దీని పరిధి తగ్గిపోయింది. జిల్లాలో మూడు అసెంబ్లీ సెగ్మెంట్‌లుండగా ఒక నియోజకవర్గానికి మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి ప్రాతినిథ్యం వహిస్తున్నారు. రెండు సెగ్మెంట్‌లలో ఎమ్మెల్యేలు అంతా తామై వ్యవహరిస్తున్నారు. నిర్మల్‌కు చెందిన మంత్రి పక్కనే ఉన్న ముథోల్, ఖానాపూర్ సెగ్మెంట్‌లలో ప్రత్యక్షంగా జోక్యం చేసుకునే పరిస్థితి లేదంటున్నారు. నియోజకవర్గాలకు అక్కడి ఎమ్మెల్యేలే బాస్‌లన్న సంకేతాలు ఉండడమే దీనికి కారణమంటున్నారు. ఇటీవల ఖానాపూర్‌లో అక్కడి ఎమ్మెల్యే రేఖా నాయక్, మాజీ ఎంపీ రమేష్ రాథోడ్‌ల మధ్య మంత్రి అల్లోల సమక్షంలోనే వాగ్వాదం జరిగినప్పటికీ ఆయన వారిద్దరిని స్వయంగా వారించే ప్రయత్నం చేయకపోవడం సర్వత్రా చర్చనీయాంశమవుతోంది. మంత్రి జోక్యం చేసుకుంటే స్థానిక ఎమ్మెల్యే చిన్న బుచ్చుకుంటారన్న భావనతోనే మంత్రి మిన్నకుండి పోయారంటున్నారు. కాగా, ముథోల్ సెగ్మెంట్‌లో అక్కడి ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి, ఖానాపూర్ సెగ్మెంట్‌లో రేఖా శ్యాం నాయక్‌లు ఎక్కువగా గడుపుతూ ప్రతిరోజు ఏదో ఒక కార్యక్రమంలో పాల్గొంటున్నారు. ముఖ్యంగా నిర్మల్ సెగ్మెంట్‌లో మాత్రం పరిస్థితి మరింత గంభీరమవుతోంది. మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి ఎక్కువగా సెగ్మెంట్‌లోనే గడుపుతున్నారు. ప్రతీరోజు ఆయన సెగ్మెంట్‌లో పర్యటిస్తూ ఉదయం నుంచి సాయంత్రం వరకు బిజీగా మారిపోతున్నారు. అధికారిక కార్యక్రమాలతో పాటు పార్టీ కార్యక్రమాలు, ప్రైవేటు కార్యక్రమాల్లో మంత్రి చురుకుగా పాల్గొనడంతో సంబంధిత శాఖల అధికారులు, ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పోలీసులు హైరానాకు గురవుతున్నారంటున్నారు.

● అధికారులకు తప్పని తిప్పలు

జిల్లాలోని మూడు అసెంబ్లీ సెగ్మెంట్‌లలో పోలీసు అధికారులు రెవెన్యూ శాఖ అదికారులు మంత్రి, ఎమ్మెల్యేల నిరంతర కార్యక్రమాలతో తిప్పలు పడుతున్నారు. ప్రతీరోజు అమాత్యుల కార్యక్రమాలు ఉంటున్నందున అధికార యంత్రాంగం వారికి అందుబాటులో ఉండాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది. ఏ నిమిషంలో అమాత్యులు ఏ శాఖ సమాచారాన్ని కోరుతారో తెలియని పరిస్థితి ఉందంటున్నారు. అలాగే అక్కడికక్కడే సిఫార్సులు కూడా చేస్తుండడంతో యంత్రాంగం ఇబ్బందుల పాలవుతుందంటున్నారు. మంత్రులు, ఎమ్మెల్యేలు స్థానికంగా ఉంటుండడంతో పాలన గాడిన పడే కన్నా తిరోగమనం వైపు పయనిస్తోందంటున్నారు. అయితే, పోలీసు శాఖ పరిస్థితి మాత్రం మరింత దయనీయంగా మారుతోందంటున్నారు. అసలే సిబ్బంది కొరత సమస్యను ఎదుర్కొంటున్న పోలీస్ శాఖకు ప్రొటోకాల్ వ్యవహారం మరింత భారంగా మారుతోందంటున్నారు. ఉదయం నుంచి రాత్రి వరకు మంత్రి, ఎమ్మెల్యేల వెంట పోలీసులు ఉండాల్సి వస్తుందంటున్నారు. ఇదిలా ఉండగా ఈ పర్యటనలు, కార్యక్రమాల సందర్భంగా పెద్ద మొత్తంలో కూడా నిధుల వ్యయమవుతున్నాయి. ఈ ఆర్థిక భారం మోయలేక సంబంధిత రెవెన్యూ అధికారులు తప్పించుకొని తిరగాల్సిన పరిస్థితి తలెత్తుతోందంటున్నారు.

● అప్పటికప్పుడే పర్యటనలు.. నిర్ణయాలు

కాగా, మంత్రులు, ఎమ్మెల్యే పర్యటన షెడ్యూల్ అప్పటికప్పుడే రూపొందిస్తున్నారు. అలాగే వీరు తాము జరిపే పర్యటన సందర్భంగా స్థానిక ప్రజల డిమాండ్ల మేరకు అక్కడికక్కడ వివిధ పనుల కొరకు సిఫార్సులు చేస్తుండడం, హామీలు ఇస్తుండడంతో సంబందిత శాఖ అధికారులు హడలెత్తిపోతున్నారంట్యూన్నారు. ప్రస్తుతం అమాత్యుల పర్యటనలు అంటేనే సంబందిత శాఖ అదికారులు ఇక్కట్లకు గురవుతున్నారంటున్నారు. వీరికి తోడుగా పోలీసుల పరిస్థితి మరింద దయనీయంగా మారిదంటున్నారు. నిర్మల్‌లో టౌన్, రూరల్ సర్కిల్ ఇన్స్‌పెక్టర్‌ల పరిస్థితి మరింత క్లిష్టంగా మారిందంటున్నారు. మంత్రి పర్యటనల సందర్భంగా వీరిద్దరిరీ తమ బాద్యతలు కత్తి మీద సాముగా మారుతున్నాయన్న అభిప్రాయాలున్నాయి.

● ఆందోళనకు గురి చేస్తున్న ఆర్థిక భారం

మంత్రులు, ఎమ్మెల్యేలు పాల్గొనే వివిధ కార్యక్రమాల కోసం జరిగే ఖర్చు సంబందిత శాఖల అధికారులు భరించాల్సి వస్తోందంటున్నారు. అలాగే ఏ శాఖ ముందుకు రాకపోతే ఆ భారమంతా రెవెన్యూ శాఖనే భరించాల్సి వస్తోందని పేర్కొంటున్నారు. దీంతో సంబంధిత శాఖ అదికారులు హైరానాకు గురవుతున్నారంటున్నారు.

(- ఆంధ్రజ్యోతి, నిర్మల్)

ఆగమవుతున్న అన్నదాతల బతుకులు!

■ ఆదిలాబాద్ జిల్లాలో ఒకేరోజు ఇద్దరు రైతుల బలవన్మరణాలు ■ అనాథలవుతున్న కుటుంబాలు ■ ప్రత్యేక రాష్ట్రంలోనూ ఆగని ఆత్మహత్యలు



ఆత్మహత్య చేసుకున్న రైతు మల్లయ్య(ఫైల్)

నమ్ముకున్న వ్యవసాయం ఆదుకోక పోతుందన్న దీమాతో సాగుకు సన్నద్ధమవుతున్న అన్నదాతకు అడుగడుగునా అవస్థలే ఎదురవుతున్నాయి. వర్షాభావ పరిస్థితులకు బాధ పడాలో లేదా సమృద్ధిగా కురిసిన వర్షాలకు సంబర పడాలో అర్థంకాక అన్నదాతల బతుకులు ఆగమవుతున్నాయి. అసలే సాగునీటి వసతులు అంతంత మాత్రంగా ఉన్న జిల్లాలో ఎక్కువగా వర్షాధార పంటలనే సాగు చేస్తుంటారు. అప్పులు చేసి పంటలను వేసినా వరుణుడి కరుణ కోసం ఎదురు చూడాల్సిన పరిస్థితులు దాపురిస్తున్నాయి. అయితే గడిచిన 8 నెలల్లోనే ఆదిలాబాద్ జిల్లా వ్యాప్తంగా 20మంది రైతులు బలవన్మరణానికి పాల్పడ్డారు. జిల్లాలో జరుగుతున్న రైతు ఆత్మహత్యలకు అసలు కారణం పత్తి పంట సాగేనని ప్రభుత్వం గతేడు భావించి పత్తి పంటకు ప్రత్యామ్నయంగా సోయా, కంది పంటలను సాగు చేయాలని జోరుగా ప్రచారం చేసింది. దీంతో ప్రభుత్వ ప్రయత్నాలు ఫలించి పత్తి పంట సాగు తగ్గింది. అయినా ప్రత్యామ్నాయ పంటలకు ఆశించిన స్థాయిలో ధరలు లేక పోవడంతో లాభాల మాట దేవుడెరుగు గానీ నష్టాలే మిగిలాయి. ప్రతియేటా పంట చేతికి వచ్చిన సమయంలో రైతులు ఆత్మహత్యలు చేసుకోవడం కనిపిస్తోంది. కానీ, ఈ యేడు పంట చేతికి రాక ముందే దిగుబడి రాదన్న బెంగతో ఒకరు, అప్పులు తీరవన్న ఆవేదనతో మరొకరు పురుగు మందులను, ఉరి తాళ్లను ఆశ్రయించి ఉసురు తీసుకుంటున్నారు. ప్రత్యేక రాష్ట్రంలో కూడా రైతు ఆత్మహత్యలు ఆగక పోవడం ఆందోళన రేకెత్తిస్తోంది.

● అప్పు తీర్చే మార్గం లేకనే..

తాంసి మండల కేంద్రానికి చెందిన యువ కౌలు రైతు అప్పు తీర్చే మార్గం లేక పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. బట్టుచిన్నరాజన్న(33) అనే రైతు గత కొద్ది కాలంగా అప్పుల ఊబిలో కూరుకు పోయాడు. తల్లిదండ్రుల పేరున భూమి ఉనప్పటికీ ఆ భూమిని తాను కౌలుకు తీసుకుంటూ మొత్తం 9ఎకరాలలో సాగు చేశాడు. అయితే గతేడు పంటలు సరిగా పండక పోగా గిట్టుబాటు ధరలు కూడా దక్కలేదు. అలాగే ఈయేడూ పంట పండుతుందో? లేదోనన్న ఆవేదనతో గత కొద్ది రోజుల నుంచి మదన పడ్డాడు. చేసిన అప్పులు తీరుతాయో? లేదోనన్న బెంగతో పంటలకు పిచికారి చేసేందుకు తెచ్చుకున్న పురుగుల మందునే తాగి ప్రాణాలు వదిలాడు. అప్పులు తీర్చే మార్గం కనిపించక, కన్న వారికి, కట్టుకున్న భార్యకు తన ముఖం చూపే ధైర్యం చాలక తనువు చాలించాడు. అందరి రైతుల మాదిరిగానే బట్టుచిన్న రాజన్న సోయా పత్తి పంటలను సాగు చేశాడు. గత నెల రోజులుగా చినుకుల జాడ లేక పోవడంతో వాడుతున్న పంటలను చూసి పెట్టుబడీ చేతికి రావన్న బెంగతో ఆత్మహత్యకు పాల్పడ్డట్లు కుటుంబ సభ్యులు పేర్కొంటున్నారు.

● దిగుబడి రాదన్న బెంగతో..

అప్పు అధికమై బతుకు భారమై తలమడుగు మండలంలోని కజ్జర్ల గ్రామానికి చెందిన రైతు ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మొట్టె మల్లయ్య(50) అనే రైతు కొనేళ్ల నుంచి తనకున్న వ్యవసాయ పొలంతోపాటు మరికొంత భూమిని కౌలుకు తీసుకొని వ్యవసాయం సాగు చేసుకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. గత రబీలో వేరుశనగ పంటను సాగు చేసినప్పటికీ అనుకున్న స్థాయిలో దిగుబడి రాలేదు. దీంతో అప్పులు అధికమయ్యాయి. ఈయేడు తన వ్యవసాయ పొలంతో పాటు కౌలు పొలంలో పంటలను సాగు చేశాడు. గతేడు అప్పులకు ఈ యేడు పెట్టిన పెట్టుబడులు అధికం కావడంతో మనస్థాపానికి గురై ప్రతీరోజు కుటుంబ సభ్యులతో చర్చిస్తూ లోలోన కుమిలి పోయేవాడు. ఎలాగైనా పంటలు పండించి అప్పులు తీర్చుదామనుకున్న వాతావరణం అనుకూలించక పోవడంతో అతలాకుతలమయ్యాడు. దీంతో కుటుంబ సభ్యులకు దూరమయ్యాడు.

● 2014-17 సంవత్సరంలో ఉమ్మడి జిల్లాలో ఆత్మహత్య చేసుకున్నరైతుల వివరాలు..

సంవత్సరం	అధికారికంగా రైతుల సంఖ్య	అనాధికారికంగా	పరిహారం పొందిన రైతుకుటుంబాలు
2014లో	45 మంది	73 మంది	17మందికి
2015లో	50 మంది	101మంది	34 మందికి
2016లో	26 మంది	67 మంది	14 మంది
2017లో	ప్రకటించలేదు	20 మంది	దరఖాస్తులు పెండింగ్

● పెద్దదిక్కును కోల్పోతున్న కుటుంబాలు

అప్పటి వరకు దీమాగా ఉన్న ఆ రైతు కుటుంబాలు కుటుంబ పెద్ద దిక్కును కోల్పోవడంతో అనాథలుగా మారుతున్నాయి. ప్రధానంగా సాగులో నష్టాలు, కుటుంబ పోషణ భారమవడంతోనే రైతులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. తొందర పాటు ఆలోచనలతో నిండు నూరేళ్ల జీవితాన్ని బలవంతంగా ఉసురు తీస్తున్నారు. తనను నమ్ముకున్న కుటుంబం ఏమై పోతుందోనన్న ఆలోచన లేక పోవడంతో బాధిత కుటుంబాలు భజారున పడుతున్నాయి.ఆత్మహత్య చేసుకున్న చేసిన అప్పులు మాత్రం తీరడం లేవు. మోయలేనంత అప్పుల భారం పడడంతో మహిళలు సైతం మానసిక ఒత్తిళ్లకు గురవుతూ భయంకర వ్యాధుల భారీన పడుతున్నారు. ప్రభుత్వం అందించే నష్ట పరిహారం ఏళ్ల తరబడి అందక పోవడంతో అపన్నహస్తం కోసం బాధిత కుటుంబాలు ఎదురు చూస్తున్నాయి. కానీ, ప్రభుత్వం పరిహారం అందించడంలో నిండు నిర్లక్ష్యాన్ని చూపుతోంది. సరైన ఆధారాలు లేవంటూ రైతు కుటుంబాలకు మొండి చేయే చూపుతోంది. పరిహారం పెంచిన సకాలంలో పరిహారం చేతికి అందక అన్నదాతల కుటుంబాలు ఆందోళనకు గురవుతున్నాయి.

● ఆత్మహత్యల నివారణకు చర్యలేవీ?

- సంగెపు బొర్రన్న, రైతు ఆత్మహత్యల నివారణ కమిటీ జిల్లా అధ్యక్షుడు, ఆదిలాబాద్



తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన జిల్లాలో రైతు ఆత్మహత్యలు ఆగడం లేదు. ఆత్మహత్యల నివారణకు ప్రభుత్వం ఎలాంటి చర్యలు చేపట్టక పోవడంతో అన్నదాతలు దిక్కుతోచని స్థితిలోనే బలవన్మరణాలను పాల్పడుతున్నారు.ఆపదలో ఉన్న రైతులను గుర్తించి ఆదుకోవాల్సిన ప్రభుత్వం ఆ దిశగా చర్యలు చేపట్టడం లేదు. రైతుల్లో అవగాహన కల్పించాల్సిన కార్యక్రమాలు కూడా చేపట్టడం లేదు. తీరా రైతు ప్రాణాలు గాలిలో కలిసిన ఆ కుటుంబాన్ని ఆర్థికంగా ఆదుకోవడంలో ఆలస్యమే జరుగుతోంది.

(- ఆంధ్రజ్యోతి, ఆదిలాబాద్)

జంబ్లింగ్ వర్డ్స్

1. WLKA ▸ ....
2. NGKI ▸ ....
3. DMBU ▸ ....
4. MEUT ▸ ....

జంతర్‌మంతర్

1. ద్భుఅతం ▸ ....
2. తణంక్ష ▸ ....
3. త్తిడిఒ ▸ ....
4. సంవికా ▸ ....

చెప్పగలరా?

పాలులో ఉన్నా కానీ వేలులో లేను
యతిలో ఉన్నా కానీ గతిలో లేను
సందులో ఉన్నా కానీ విందులో లేను
అయితే ఇంతకీ నేనెవర్నో చెప్పగలరా?

సూక్తి

మనం ఉన్నతంగా ఎదగడానికీ, నష్టపోవడానికీ కారణం మన ఆలోచనలే.

రోబోల రికార్డ్ బ్రేక్ డ్యాన్స్

రోబో స్టెప్పు వేస్తే.. అదిరి పోతుంది కదూ! మరి ఒకేసారి వెయ్యికి పైగా రోబోలు కదం తొక్కితే.. డ్యాన్సులు చేసి అదరగొడితే అద్భుతం కదా! ఒకే సైజులోని రోబోలన్నీ కాలంలో ఒకే రీతిలో డ్యాన్స్ చేసి 'గిన్నిస్ పుటల్లో' స్థానం పొందాయి.

సాంకేతిక పరిజ్ఞానంతో అభివృద్ధి పరిచిన 1069 రోబోలు విభిన్నంగా డ్యాన్స్ చేసి చూపరులను ఆకట్టుకున్నాయి. ప్రపంచ రికార్డును సాధించి గిన్నిస్ పుటలకెక్కాయి. డబ్ల్యు.ఎల్ ఇంటిలెజెంట్ టెక్నాలజీ కంపెనీ లిమిటెడ్ వీటిని రూపొందించింది. 'వన్ గ్రూప్ కంట్రోల్ సిస్టమ్' ప్రోగ్రామ్ ఆధారంగా ఇవి ఏకకాలంలో డ్యాన్స్ చేశాయి. చిందులతో కదం తొక్కిన ఆ రోబోల పేరు 'దోబి'. చైనాలో గతంలో జరిగిన బీర్ ఫెస్టివల్ సందర్భంగా నిర్వహించిన వేడుకల్లో 1007 రోబోలు బ్రేక్ డ్యాన్స్ చేసి గిన్నిస్ రికార్డు సృష్టించాయి. ఆ రికార్డును 'దోబి' రోబోలు ప్రస్తుతం బద్దలుకొట్టాయి. ఈ దోబి రోబోల ఎత్తు - 47.3 సెంటిమీటర్లు. ఇవి పాటలు పాడటంతో పాటు, ఫుట్‌బాల్ కూడా ఆడతాయి. కుంగ్‌ఫూ కూడా చేయడం విశేషం. వీటి డ్యాన్సింగ్ వీడియోను యూట్యూబ్‌లో గంట వ్యవధిలోనే లక్షల మంది చూశారు.

మీకు తెలుసా?

షాంగై ఎక్స్‌పో పార్క్‌లో గత సంవత్సరం జరిగిన 'ఫ్రాన్స్ నేషనల్ పెవిలియన్ డే'లో సందర్శకులను అలరించేందుకు నిర్వాహకులు 20 రోబోలతో డ్యాన్స్ కార్యక్రమాన్ని నిర్వహించారు. అంతేకాదు వాటితో సాకర్ కూడా ఆడించారు.





'రోబో' స్టెప్పుల రికార్డు

ప్రభుదేవా డ్యాన్స్ మెరుపులు, చిరంజీవి స్టెప్పులు అందరికీ తెలుసు. మరి చిందులేసే రోబోలు తెలుసా? చైనా కొత్త సంవత్సర వేడుకల్లో భాగంగా 540 రోబోలు ఒకే వేదికపై డ్యాన్సులు చేసి అలరించాయి. అంతేకాదు ప్రపంచంలోనే అత్యధిక మంది వీక్షించిన టీవీ ప్రోగ్రామ్‌గా అది రికార్డులకెక్కింది. రోబోలు చిందేస్తుంటే 26 డ్రోన్లు ఆ నృత్యాన్ని వీడియో తీశాయి. చైనా సెంట్రల్ టెలివిజన్(సీసీటీవీ) ఈ కార్యక్రమాన్ని ప్రసారం చేయగా 70 కోట్ల మంది వీక్షించటం విశేషం. ప్రపంచంలోనే అత్యధిక ప్రజలు చూసిన కార్యక్రమంగా రోబో డ్యాన్స్ నిలిచింది. సాహిత్యాన్ని, సంగీతాన్ని అనుసరించి కొరియోగ్రాఫర్లు డ్యాన్స్ కంపోజ్ చేస్తారు. అదే విధంగా రోబోలు సంగీతానికనుగుణంగా నృత్యం చేసేలా వీటిని రూపొందించారు. 'ప్రతి రోబోలో 16 స్టీరింగ్ ఇంజిన్లు ఉన్నాయి. మానవుడి తల, కాళ్లు, చేతులు ఏ విధంగా అయితే కదుపుతారో అదే విధంగా రోబోలు కదలడానికి వీలుగా ఈ స్టీరింగ్ ఇంజిన్స్ ఉపయోగపడతాయి.

రోబోట్ డ్యాన్స్

రోబోలను ఇమిటేట్ చేస్తూ చేసే డ్యాన్సే 'రోబోట్ డ్యాన్స్'. మైఖేల్ జాక్సన్‌తో ఈ డ్యాన్స్ బాగా ప్రాచుర్యంలోకి వచ్చింది. 'డ్యాన్సింగ్ మెషిన్' పాటలో - మైఖేల్, తన సోదరులతో కలిసి 'రోబోట్ డ్యాన్స్' చేశారు. 'బిల్లి జీన్' అనే పాటలో కూడా 'రోబోట్ డ్యాన్స్' చేసి అలరించాడు.


మెల్‌బోర్న్ యూనివర్సిటీలో 'రోబోగాల్స్' అనే బృందం, 318 మంది 'రోబోట్ డ్యాన్స్' చేసి వరల్డ్ రికార్డ్స్‌లో స్థానం పొందారు.

ఔనా!



వాసన పసిగట్టే శక్తి శునకాల కన్నా, చీమలకే ఎక్కువ.

బొమ్మ గీయండి



దారి కనుక్కోండి



రంగులు దిద్దండి



నవ్వుల్ నవ్వుల్

అప్పారావు : ఏరా! వెళ్లినప్పుడు నాలుగు గంటల్లో విజయవాడ వెళ్లావు కదా! వచ్చేటప్పుడు ఎనిమిది గంటలు పట్టిందేం?

సుబ్బారావు : కారు తయారు చేసిన వెధవ ఎవడో గానీ, ముందుకు వెళ్లడానికి నాలుగు గేర్లు ఇచ్చాడు. వెనక్కి రావడానికి రెండు గేర్లు మాత్రమే ఇచ్చాడు రా!

అప్పారావు : !!!!!!!!!


టంగ్ ట్విస్టర్స్

1. Upper roller lower roller Upper roller lower roller. ..
2. Swan swam over the sea,
   Swim, swan, swim!
   Swan swam back again
   Well swum, swan!
3. I saw a saw that could out saw any other saw I ever saw.

చుక్కలు కలపండి



మీకు తెలుసా?



ప్రపంచంలో రెండు శాతం మందికి మాత్రమే ఆకుపచ్చ రంగు కళ్లు ఉంటాయి.

జవాబులు

చెప్పగలరా? : పాయసం
జంతర్‌మంతర్ : 1. అద్భుతం 2. తక్షణం 3. ఒత్తిడి 4. వికాసం
జంబ్లింగ్ వర్డ్స్ : 1. WALK 2. KING 3. DUMB 4. MUTE

అదో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల. ఒకప్పుడు 20 మంది విద్యార్థులతో వెలవెలబోతుండేది. ప్రభుత్వం ఏ జీవోతో ఎప్పుడు మూసేస్తుందో తెలియని పరిస్థితి ఉండేది. కానీ ఉపాధ్యాయుల కృషి, అంకితభావంతో దాని దశ తిరిగింది. మూడేళ్ల క్రితం ఆంగ్లమాధ్యమం ప్రవేశపెట్టడం, ఉపాధ్యాయుల ప్రచారంతో ప్రస్తుతం 300 మంది విద్యార్థులతో కళకళలాడుతున్నది.

◆ మందమర్రి

నాడు వెలవెల..

నేడు కళకళ



కరాటేలో శిక్షణ పొందుతున్న విద్యార్థులు

మందమర్రి పట్టణంలోని కేకే 5 ఫిల్టర్‌బెడ్ ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాల ప్రైవేట్‌కు దీటుగా దూసుకెళ్తున్నది. విద్యార్థులను చేర్చుకోవడంలోనూ వారిని మెరికల్లా తీర్చిదిద్దడంలోనూ ఇక్కడి ఉపాధ్యాయుల పాత్ర అనిర్వచనీయం. అందుకే ఒకప్పుడు 20 మంది విద్యార్థులతో వెలవెలబోగా, ప్రస్తుతం 300 మంది విద్యార్థులతో కళకళలాడుతున్నది.

- మందమర్రిలోని కేకే 5ఫిల్టర్ బెడ్ ప్రాథమిక పాఠశాల పరిస్థితి
- ఒకప్పుడు 20 మంది విద్యార్థులతో మునివేత దిశగా..
- ప్రస్తుతం 300 మంది విద్యార్థులతో జిల్లాకే ఆదర్శం
- ఉపాధ్యాయుల కృషి, అంకితభావంతో దినదినాభివృద్ధి

● ఉపాధ్యాయుల కృషితో..

ఈ పాఠశాల ఉపాధ్యాయులు ఏటా వేసవి సెలవుల్లో కాలనీల్లోని చిన్నారుల పూర్తివివరాలు సేకరిస్తున్నారు. అనంతరం ఇల్లిల్లూ తిరుగుతూ తల్లిదండ్రులకు అవగాహన కల్పిస్తున్నారు. ప్రైవేట్ స్కూళ్లలో నిపుణులైన ఉపాధ్యాయులుండరనీ, వేలకొద్దీ ఫీజులు వసూలుచేస్తారనీ, తాము అన్ని విధాలా శిక్షణ పొందామనీ, తమ పాఠశాలకు చిన్నారులను పంపితే పిల్లలను మెరికల్లా తీర్చి దిద్దుతామంటూ విశ్వాసం కల్పిస్తున్నారు. దీంతో చాలా మంది తల్లిదండ్రులు తమ చిన్నారులను ఈ పాఠశాలకు పంపుతున్నారు. ఉపాధ్యాయులు అంకితభావంతో పాఠాలు బోధించడమేగాక ప్రతి నెలా తల్లిదండ్రులతో సమావేశాలు నిర్వహిస్తున్నారు. విద్యార్థుల పట్ల ఎలాంటి శ్రద్ధ తీసుకోవాలో, ఇంటి వద్ద ఎలా చదివించాలో సూచిస్తున్నారు.



మాట్లాడుతున్న ఉపాధ్యాయులు (ఫైల్)

● విప్ దత్తత..

ఇక్కడి ఉపాధ్యాయుల కృషిని గమనించిన ప్రభుత్వ విప్ నల్లాల ఓదెలు, తన తండ్రి నల్లాల రాజం పేరిట ఈ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను దత్తత తీసుకున్నారు. విద్యార్థుల సంఖ్య ఎక్కువగా ఉన్నందున అదనపు గదుల నిర్మాణంపై దృష్టి సారించారు. రాజీవ్ విద్యామిషన్ అధికారులతో మాట్లాడి రూ.13 లక్షల నిధులు మంజూరయ్యేలా చూశారు. ఈమేరకు అదనపు గదుల నిర్మాణం కొనసాగుతున్నది. ఈ పాఠశాల నడుస్తున్న తీరును చూసి, పలువురు దాతలు విరాళాలు అందించేందుకు ముందుకువస్తున్నారు. ప్రస్తుతం ఈ పాఠశాలలో నలుగురు ప్రభుత్వోపాధ్యాయులు పని చేస్తుండగా మరో ముగ్గురిని డిప్యూటేషన్‌పై తీసుకొచ్చారు.

● ఆశ్చర్యపోయిన డీఈఓ

ఇటీవల ఈ పాఠశాల వార్షికోత్సవానికి డీఈఓ రవికాంత్‌రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఇక్కడ చదువుతున్న విద్యార్థులు, వారిపట్ల ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పడుతున్న తపనను చూసి ఆశ్చర్యపోయారు. ఈ పాఠశాల తెలంగాణ రాష్ట్రానికే ఆదర్శమని కొనియాడారు. విద్యార్థులను చేర్పించేందుకు ఉపాధ్యాయులు అనుసరిస్తున్న విధానాలు, బోధిస్తున్న తీరుపై వీడియో చిత్రీకరణ చేసి, అందుబాటులోకి తెస్తామని చెప్పారు. ఈ తరహా విధానాలను రాష్ట్రవ్యాప్తంగా అన్ని ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు అనుసరించాల్సిన అవసరముందని డీఈఓ అభిప్రాయపడ్డారు. భవిష్యత్‌లో ఈ పాఠశాలలో ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల కృషితో విద్యార్థుల సంఖ్యను 600కు పెంచాలనీ, ఆ యజ్ఞంలో తాను కూడా భాగస్వామినవుతానని సభ నుంచే వెల్లడించారు.

ఉపాధ్యాయుల కృషి ఫలితంగానే..

-రమేశ్, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు



మా ఉపాధ్యాయులు చేసిన కృషి ఫలితంగానే పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెరిగింది. ఉపాధ్యాయుల మధ్య సమన్వయంతోనే పాఠశాల అభివృద్ధి పథంలో నడుస్తున్నది. రానున్న రోజుల్లో విద్యార్థుల సంఖ్య మరింతగా పెంచేందుకుప్రణాళికలు సిద్ధం చేస్తున్నాం. తెలుగు పాఠశాలలో ఆంగ్ల బోధన ప్రారంభించిన అతి కొద్ది కాలంలోనే ఇంత మంది విద్యార్థులు చేరడం మా ఉపాధ్యాయుల పని తీరుకు నిదర్శనం.

మరికొందరు ఉపాధ్యాయులను నియమిస్తాం

- ఎంఈఓ పోచయ్య



విద్యార్థుల సంఖ్యను దృష్టిలో పెట్టుకొని మరికొందరు ఉపాధ్యాయులను నియమిస్తాం. ఈ పాఠశాల విద్యాబోధన, విద్యార్థుల సంఖ్య పరంగా మండలంలోనే ముందుంది. జిల్లా విద్యాధికారి కూడా ప్రత్యేకశ్రద్ధ చూపుతున్నారు. ఈ విద్యా సంవత్సరం ఉపాధ్యాయులు ఎంచుకున్న లక్ష్యం పూర్తిచేసేందుకు నా వంతు సహాయసహకారాలు అందిస్తా.

సమష్టి కృషి వల్లే పాఠశాల అభివృద్ధి

- ఇన్నారెడ్డి, పీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షుడు



సమష్టి కృషి ఫలితంగానే కేకే 5 ప్రాథమిక పాఠశాల దినదినాభివృద్ధి చెందుతున్నది. అసలు ఈ పాఠశాల ఉంటుందో లేదో అని కూడా పలువురు అనుమానాలు వ్యక్తం చేశారు. దీనిని సవాలుగా తీసుకొని ఎక్కువ మంది విద్యార్థులను చేర్పించడమే లక్ష్యంగా పనిచేశాం.

వీరి పథం.. పర్యావరణ హితం!



కాగజ్‌నగర్ టౌన్: కాగజ్‌నగర్ పట్టణానికి చెందిన పలువురు యువకులు పర్యావరణ హిత గణపతుల తయారీలో తలమునకలయ్యారు. ప్లాస్టర్ ఆఫ్ పారిస్, హానికారక రంగులు, రసాయనాలు వినియోగించకుండా కేవలం మట్టి, గడ్డి, తడుకలు, పసుపుకొమ్ములు, రాగి చెంబులు, తదితర వస్తువులతో వినాయక విగ్రహాలను రూపొందిస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారు. రెండు నెలలుగా విగ్రహాలు రూపుదిద్దుకుంటుండగా, ప్రస్తుతం పూర్తికావచ్చాయి.

- మట్టి గణపతుల తయారీలో యువకులు
- సహజంగా లభించే వస్తువుల వినియోగం

● యువజన గణేష్ మండలి..

కాగజ్‌నగర్ పట్టణం ద్వారాకానగర్‌లోని యువజన గణేష్ మండలిలో తేలి శ్రీనివాస్ ఏటా తన మిత్రులతో కలిసి పర్యావరణ అనుకూల విగ్రహాలను తయారుచేస్తున్నాడు. ప్లాస్టర్ ఆఫ్ పారిస్, ఇతర రసాయన పదార్థాలు వినియోగించకుండా కేవలం తడకలు, వెదురు, తదితర పదార్థాలతో వినాయక ప్రతిమలు రూపొందిస్తూ నిర్వాహకులకు అందిస్తున్నాడు. ఈ ఏడాది 1500 రాగి చెంబులను ఉపయోగించి, విగ్రహాన్ని తయారుచేస్తుండడం విశేషం.

● ఆరాధన గణేష్ మండలి ఆధ్వర్యంలో..

ద్వారకానగర్‌కే చెందిన ఆరాధన గణేష్ మండలి ఆధ్వర్యంలో శ్రీకాంత్, అతని మిత్రులు కలిసి గోనెసంచులు, వెదురు, తదితరవస్తువులతో వినాయక విగ్రహాలను తయారుచేస్తున్నారు. ఏటా ఎలాంటి రసాయనాలు, హానికారక రంగులు లేకుండా ప్రతిమలను రూపొందిస్తుండడం విశేషం. ఈ ఏడాది కేవలం పసుపుకొమ్ములతో విగ్రహాన్ని తయారుచేస్తుండడం విశేషం.

● లక్ష్మీనారాయణ ఆలయంలో..

కాగజ్‌నగర్ పట్టణంలోని లక్ష్మీనారాయణ ఆలయంలో ప్రతిష్ఠించేందుకు మట్టితో గణనాథుడి విగ్రహాన్ని తయారుచేస్తున్నారు. ప్రధానంగా తయారీదారు రాజు ప్రత్యేక చొరవతో వివిధ చెరువుల్లోని మట్టిని తీసుకొచ్చి వినాయక విగ్రహాన్ని రూపొందిస్తున్నాడు. తయారీ కోసం ఎలాంటి హానికారక రసాయనాలుగానీ రంగులుగానీ వినియోగించడం లేదు.

పర్యావరణ పరిరక్షణ కోసం...

-శ్రీకాంత్, ఆరాధన గణేష్ మండలి



పర్యావరణ పరిరక్షణ కోసం మేము మా వంతు ప్రయత్నం చేస్తున్నాం. ఇందులో భాగంగా ఈసారి వినూత్నంగా పసుపుకొమ్ములతో గణనాథుడిని రూపొందిస్తున్నాం. రెండు నెలలుగా ఇదే పనిలో ఉన్నాం. ఏటా వైవిధ్యమైన గణనాథుడి విగ్రహాలు తయారుచేస్తున్నా ఇప్పటివరకు ఎలాంటి హానికారక రంగులు, పదార్థాలు వినియోగించలేదు.

గత 15 ఏళ్లుగా...

-తేలి శ్రీనివాస్, యువజన గణేష్ మండలి



15 ఏళ్లుగా గణనాథుడి విగ్రహాలు తయారు చేస్తున్నాం. కానీ ఎలాంటి కాలుష్యకారక పదార్థాలు వినియోగించడం లేదు. ఈ సారి 1500 రాగి చెంబులను ఉపయోగించి విగ్రహాన్ని రూపొందిస్తున్నాం. రెండు నెలల నుంచి క్రితం తయారీ మొదలుపెట్టాం. మరో మూడు రోజుల్లో విగ్రహం పూర్తవుతుంది.



కాగజ్‌నగర్‌లో రాగి చెంబులతో గణనాథుడి విగ్రహాన్ని తయారు చేస్తున్న గణేశ్ మండలి సభ్యులు ↑

← పసుపు కొమ్ములతో తయారవుతున్న గణనాథుడు

RAGHUVARAN IS BACK

ఈనెల 25న బ్రహ్మాండమైన విడుదల



సప్తగిరి

70 ఎంఎం ఎ/సి
ఆర్.టి.సి క్రాస్ రోడ్స్


ASIAN సినీస్క్వేర్ ఎ/సి - ఉప్పల్	Cinemas లియోనియో - శామీర్‌పేట్
లక్ష్మీకళ ఎ/సి - మూసాపేట్	Cinépolis మంజీరా మాల్ - కూకట్‌పల్లి
ASIAN జిపిఆర్ ఎ/సి - కూకట్‌పల్లి	Cinépolis CCPL ఎ/సి - మల్కాజ్‌గిరి
ASIAN ఎంక్యూబ్ ఎ/సి - అత్తాపూర్	Cinépolis మంత్రామాల్ - అత్తాపూర్
ASIAN రాధిక ఎ/సి - కాప్రా	TIVOLI కాంప్లెక్స్ ఎ/సి - సికింద్రాబాద్
ASIAN శివగంగ - దిల్‌సుఖ్‌నగర్	Cine Planet మల్టీప్లెక్స్ ఎ/సి - కొంపల్లి
ASIAN షా షహెన్‌షా ఎ/సి చింతల్	మీరజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
PRASADS మల్టీప్లెక్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్	ఎ/సి - ఇ.సి.ఐ.ఎల్ క్రాస్ రోడ్
PVR ఇన్ ఆర్బిట్‌మాల్ - మాదాపూర్	Cinetown సినీటౌన్ ఎ/సి - మియాపూర్
PVR ఆర్.కె. కాంప్లెక్స్ - బంజారాహిల్స్	MULTIPLEX విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
PVR సెంట్రల్ మాల్ - పంజాగుట్ట	ASIAN శ్రీదేవిమాల్ - హన్మకొండ
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి	GEETHA ASIAN ఉషాప్రసాద్ - నిజామాబాద్
INOX జి.వి.కె. మాల్ - బంజారాహిల్స్	SVC ప్రతిమ ఎ/సి - కరీంనగర్
INOX ఎం.పి మాల్ - కాచిగూడ	ఎస్2 సినిమాస్ - వరంగల్
Cinemas AMEERPET బిగ్‌సినిమాస్ - అమీర్‌పేట్	

మరియు మీ అభిమాన థియేటర్లలో GLOBAL CINEMAS

వినాయక చవితి శుభాకాంక్షలతో... "పెళ్ళిచూపులు" ఫేమ్

"విజయ్ దేవరకొండ" నటించిన YOUTHFUL ENTERTAINER

ఈనెల 25న బ్రహ్మాండమైన విడుదల



శ్రీమయూరి

70 ఎంఎం ఎ/సి
ఆర్.టి.సి క్రాస్ రోడ్స్

ASIAN సినీస్క్వేర్ ఎ/సి - ఉప్పల్
లక్ష్మీకళ ఎ/సి - మూసాపేట్
ASIAN జిపిఆర్ ఎ/సి - కూకట్‌పల్లి
ASIAN ఎంక్యూబ్ ఎ/సి - అత్తాపూర్
ASIAN రాధిక ఎ/సి - కాప్రా
ASIAN శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
ASIAN షా షహెన్‌షా ఎ/సి చింతల్
PRASADS మల్టీప్లెక్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్
PVR ఇన్ ఆర్బిట్‌మాల్ - మాదాపూర్
PVR ఆర్.కె. కాంప్లెక్స్ - బంజారాహిల్స్
PVR సెంట్రల్ మాల్ - పంజాగుట్ట
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి
INOX జి.వి.కె. మాల్ - బంజారాహిల్స్
INOX ఎం.పి మాల్ - కాచిగూడ
Cinemas AMEERPET బిగ్‌సినిమాస్ - అమీర్‌పేట్
Cinemas SHAMEERPET లియోనియో - శామీర్‌పేట్
Cinépolis మంజీరా మాల్ - కూకట్‌పల్లి
Cinépolis CCPL ఎ/సి - మల్కాజ్‌గిరి
Cinépolis మంత్రామాల్ - అత్తాపూర్
TIVOLI కాంప్లెక్స్ ఎ/సి - సికింద్రాబాద్
Cine Planet మల్టీప్లెక్స్ ఎ/సి - కొంపల్లి
మీరజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
ఎ/సి - ఇ.సి.ఐ.ఎల్ క్రాస్ రోడ్
Cinetown సినీటౌన్ ఎ/సి - మియాపూర్
MULTIPLEX విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
ASIAN శ్రీదేవిమాల్ - హన్మకొండ
GEETHA ASIAN ఉషాప్రసాద్ - నిజామాబాద్
SVC ప్రతిమ ఎ/సి - కరీంనగర్
ఎస్2 సినిమాస్ - వరంగల్

తారకరామా 70 ఎంఎం ఎ/సి - కాచిగూడ
రాజధాని కాంప్లెక్స్ ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్
సత్యం 70 ఎంఎం ఎ/సి - అమీర్‌పేట్
శ్రీదేవి/శ్రీలత కాంప్లెక్స్ ఎ/సి - ఆర్.సి.పురం
రాఘవేంద్ర కాంప్లెక్స్ ఎ/సి - మల్కాజ్‌గిరి

ALANKAR అలంకార్ - లంగర్‌హౌజ్	BR హైటెక్ - మాదాపూర్
సెన్సేషన్ ఇన్‌సోమియా - ఖైరతాబాద్	విమల్ ఎ/సి - బాలానగర్
INDIRA రామకృష్ణ - అబిడ్స్	శ్రీదేవి ఎ/సి - చిలకలగూడ
సూపర్ ఎ/సి - బాలాపూర్	SVC ఈశ్వర్ - అత్తాపూర్
శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట్	SVC మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట
రాజ్యలక్ష్మి ఎ/సి - ఉప్పల్	సంతోష్ - ఇబ్రహీంపట్నం
శ్రీరామా - బహదుర్‌పుర	రుక్మిణి ఎ/సి - పటాన్‌చెరు
సాయిరంగా - మియాపూర్	శ్రీలక్ష్మి కళామందిర్ - అల్వాల్
వైజయంతి - నాచారం	మరియు మీ అభిమాన థియేటర్లలో KFC ENTERTAINMENT

విజయవంతమైన 2వ వారం



సంధ్య 70 ఎంఎం ఎ/సి- ఆర్.టి.సి క్రాస్ రోడ్స్ 11.00,2.00,6.00,9.00

భ్రమరాంబ - కూకట్‌పల్లి 11.15,2.30,6.15,9.30

రాజధాని కాంప్లెక్స్ - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15

PRASADS ఎన్.టి.ఆర్ గార్డెన్స్ - 1.45,8.15
PVR మాదాపూర్ - 11.05,2.10,7.45
PVR బంజారాహిల్స్ - 10.25,4.25
PVR పంజాగుట్ట - 12.00,4.10
PVR 10.35,1.15,7.25,10.15
INOX బంజారాహిల్స్ - 4.25,10.25
INOX కాచిగూడ - 4.30,10.30
Cinemax AMEERPET అమీర్‌పేట్ - 10.20,5.00
Cinemax SHAMIRPET శామీర్‌పేట్ - 2.20,7.50
Cinépolis KUKATPALLY కూకట్‌పల్లి ఎ/సి - 1.55,7.30
Cinépolis మల్కాజ్‌గిరి - 11.10,5.00,10.55
Cinépolis ATTAPUR అత్తాపూర్ ఎ/సి - 1.55,7.30
ASIAN కూకట్‌పల్లి - 1.40,7.40
ASIAN అత్తాపూర్ ఎ/సి - 1.40,7.20
ASIAN RADHIKA కాప్రా ఎ/సి - 4.40,10.40
ASIAN ఉప్పల్ - 10.50,4.30,10.30
Cine Planet కొంపల్లి - 1.25,4.15,10.15
- దిల్‌సుఖ్‌నగర్ 10.45,5.15
T ఇ.సి.ఐ.ఎల్ క్రాస్ రోడ్ 11.15,6.15
MULTIPLEX KVK ఎ/సి - 2.00,4.40,7.30
ASIAN హన్మకొండ - 1.40,7.40
GEETHA ASIAN నిజామాబాద్ - 1.30,10.20
SVC కరీంనగర్ - 6.15,9.15
వరంగల్ - 12.40,3.45,9.20

లక్ష్మీకళ ఎ/సి - మూసాపేట 11.15,2.45,6.15,9.45
టివోలి ఎక్స్‌ట్రీమ్ - సికింద్రాబాద్ 2.00,4.50,7.40
సినీటౌన్ మల్టీప్లెక్స్ ఎ/సి - మియాపూర్ 2.15,9.45
గంగ మల్టీప్లెక్స్ ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ 2.15PM
షెహన్ షా 70 ఎ/సి - హెచ్‌ఎంటి చింతల్ 2.30,9.30
రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 11.152.15,6.15,9.15
శ్రీలత - రామచంద్రాపురం 11.15,2.15,6.15,9.15
శ్రీనివాస 70 ఎ/సి - ఉప్పల్ 11.00,2.00,6.00,9.00
స్వప్న 35 ఎంఎం ఎ/సి - కాటేదాన్ 11.15,2.15,6.00
జగదాంబ ఎ/సి - ఘట్‌కేసర్ 11.00,2.00,6.00,9.00
కృష్ణ సినిమా - అలియాబాద్ 11.00,2.00,6.00,9.00
సెలక్ట్ ఎ/సి - మచ్చబొల్లారం 12.00,3.00,7.00,10.00
జ్యోతి ఎ/సి - ఐడిపి బొల్లారం 11.00,2.00,6.00,9.00
శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట్ 11.00,2.00,6.00,9.00
విమల్ ఎ/సి - బాలానగర్ 11.00,2.00,6.00,9.00
శ్రీదేవి ఎ/సి - చిలకలగూడ 11.15,2.15,6.15,9.15
లక్ష్మీ కళామందిర్ ఎ/సి - అల్వాల్ 11.30,2.30,6.30,9.30
కృష్ణ సినిమా - నాగారం 11.00,2.00,6.00,9.00
ముకుంద్ ఎ/సి - మేడ్చల్ 11.00,2.00,6.00,9.00

తెలుగు ప్రేక్షకుల్ని ఫిదా చేస్తున్న BLOCKBUSTER



5వ వారం

సుదర్శన్ 35 - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.15,2.15,6.15,9.15

Enjoy 4k Digital Projection & Dolby Atmos Sound System

PRASADS 11.30,5.00,8.15
PVR - మాదాపూర్ 1.00,7.25
PVR - బంజారాహిల్స్ 4.00PM
PVR - పంజాగుట్ట 11.00AM, 7.15PM
PVR - కూకట్‌పల్లి 11.00,7.45,10.30
Cinemax AMEERPET ఎ/సి - అమీర్‌పేట్ 7.30PM
Cinépolis KUKATPALLY ఎ/సి - కూకట్‌పల్లి 4.50PM
Cinépolis - మల్కాజ్‌గిరి 4.40PM
Cinépolis ATTAPUR - అత్తాపూర్ 7.35PM
TIVOLI 11.00,10.00PM
Cine Planet - కొంపల్లి 1.50,7.40PM
మీరజ్ - దిల్‌సుఖ్‌నగర్ 4.40PM
ASIAN - ఉప్పల్ 1.45,7.45

T ఇసిఐఎల్ - 2.15,9.15
INOX - బంజారాహిల్స్ 2.25,7.25
INOX ఎంపి - కాచిగూడ 4.20PM
ASIAN - కూకట్‌పల్లి 7.30PM
ASIAN - అత్తాపూర్ 1.30PM
ASIAN RADHIKA - కాప్రా 1.40,7.30
ASIAN - దిల్‌సుఖ్‌నగర్ 2.00,6.00
MULTIPLEX KVK - ఎల్‌బినగర్ 2.00,7.30
Cinetown - మియాపూర్ 2.30PM
ASIAN - హన్మకొండ - 4.50PM
GEETHA ASIAN నిజామాబాద్ - 4.40PM
ఎస్2 సినిమాస్ - 2.05,7.35

లక్ష్మీకళా సినీప్రైడ్ - మూసాపేట 11.30,2.30,6.15
విశ్వనాథ్ - కూకట్‌పల్లి 11.45,2.45,6.45,9.45
మెగా - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15
శ్రీలక్ష్మి - కర్మన్‌ఘాట్ 12.00,3.00,7.00,10.00
జ్యోతి - ఆర్.సి.పురం 11.15,2.15,6.15,9.15
శ్రీసాయిరాం - మల్కాజ్‌గిరి 11.00,2.00,6.00,9.00
సుష్మ - వనస్థలిపురం 11.15,2.15,6.15,9.15
మహేశ్వరి - మహేశ్వరం 11.00,2.00,6.00,9.00

SVC ప్రతిమ - కరీంనగర్ | SVC దేవి - జనగాం | SVC రామకృష్ణ - షాద్‌నగర్

వరంగల్
రామ్ ఎ/సి - వరంగల్
అమృత - హన్మకొండ
జయశ్రీ ఎ/సి - నర్సంపేట్

ఖమ్మం
వినోద ఎ/సి - ఖమ్మం
దుర్గా ఎ/సి - కొత్తగూడెం
ఉదయ్‌భాస్కర్ - భద్రాచలం
బాలాజీ ఎ/సి - సత్తుపల్లి
సీతారామా - మణుగూరు

కరీంనగర్
తిరందాజ్ - కరీంనగర్
న్యూఅశోక - గోదావరిఖని
బాలాజీ ఎ/సి - జగిత్యాల

నిజామాబాద్
విజయ ఎ/సి - నిజామాబాద్
ప్రియా ఎ/సి - కామారెడ్డి
మహేశ్వరి - బాన్సువాడ
వెంకటేశ్వర - ఆర్మూర్
వెంకటేశ్వర - బోధన్

మహబూబ్‌నగర్
తిరుమల కాంప్లెక్స్ - మహబూబ్‌నగర్
శ్రీనివాస ఎ/సి - వనపర్తి
వెంకటేశ్వర - గద్వాల్
బాబా - నారాయణ్‌పేట్
శ్రీనివాస ఎ/సి - జడ్చర్ల
పరమేశ్వరి - కొత్తకోట

నల్గొండ
తిరుమల ఎ/సి- నల్గొండ
శ్రీనివాస - మిర్యాలగూడ
తిరుమల - సూర్యాపేట్
వసుంధర - భువనగిరి
రంగ ఎ/సి - కోదాడ

ఆదిలాబాద్
మహేశ్వరి - ఆదిలాబాద్
శ్రీనివాస - మంచిర్యాల
నారాయణ ఎ/సి - నిర్మల్

మెదక్
సీతారామ ఎ/సి- సిద్దిపేట
రుక్మిణి ఎ/సి - సంగారెడ్డి
మోహన్ -జహీరాబాద్

రంగారెడ్డి
లక్ష్మీ ఎ/సి - తాండూర్
భవాని ఎ/సి - పరిగి

చేపలతోనే గంగపుత్రులకు ఆర్థిక లాభం



చింతలమానెపల్లి ఊర చెరువులో చేప పిల్లలను వదులుతున్న గ్రామస్థులు

చింతలమానెపల్లి : చేపలతోనే గంగపుత్రులకు ఆర్థిక లాభం ఉంటుందని చింతలమానెపల్లి గ్రామ సర్పంచ్ పూదరి లక్ష్మికిష్టయ్య అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని ఊర చెరువులో 30 వేల రాయితీ చేప పిల్లలను వదిలి వేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గంగపుత్రులకు ఇది మంచి అవకాశమని, వారు ఆర్థికంగా ఎదగడానికి దోహదపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు చాప్లె సత్తయ్య, కిష్టయ్య, చిలుకయ్య, విలాస్, గంగపుత్రుల సంఘం నాయకులు భీమయ్య, తదితరులు పాల్గొన్నారు.

'టీఆర్ఎస్‌తోనే బంగారు తెలంగాణ సాధ్యం'

బెజ్జూరు : టీఆర్ఎస్‌తోనే బంగారు తెలంగాణ సాధ్యమవుతుందని మాజీ ఎమ్మెల్యే కావేటి సమ్మయ్య అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఆవిర్భావం అనంతరం గ్రామాల్లో మౌలిక సదుపాయాలు ఏర్పడి అభివృద్ధి చెందుతున్నాయన్నారు. అభివృద్ధి దిశగా రాష్ట్ర ముఖ్యమంత్రి అహర్నిశలు కృషి చేస్తున్నారని అన్నారు. బెజ్జూరు మండలంలో హెల్త్ క్యాంపుతో పాటు రక్తదాన శిబిరం ఏర్పాటు చేస్తానని అన్నారు. ఈ సమావేశంలో సర్పంచ్ శ్రీనివాస్, నాయకులు లింగయ్య, సురేష్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

'కార్మికుల సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం'

మందమర్రిరూరల్ : కార్మికుల సమస్యలను పరిష్కరించడంలో గుర్తింపు సంఘం నిర్లక్ష్యం వహిస్తోందని ఏఐటీయూసీ బ్రాంచ్ సెక్రటరి బిక్షపతి తెలిపారు. ఆదివారం విలేకరులతో మాట్లాడుతూ కార్మికులకు సత్వరం న్యాయం జరగాలంటే సింగరేణిలో గుర్తింపు సంఘం ఎన్నికలు నిర్వహించాలని యాజమాన్యాన్ని కోరారు. కార్మికులకు లాభాల వాటాలో 30 శాతం చెల్లించాలని, నాణ్యమైన భాటా బూట్లను ఇవ్వాలని యజమాన్యాన్ని కోరారు. గత సంవత్సరం వారసత్వ ఉద్యోగ ప్రకటన చేసిన ఇప్పటి వరకు అమలుకు నోచుకోవడం లేదన్నారు.

నేడు డిప్యూటీ సీఎల్‌సీతో ఎన్నికలపై చర్చలు

ఆంధ్రజ్యోతి, మంచిర్యాల : సింగరేణి యూనియన్ గుర్తింపు ఎన్నికలు నిర్వహించడానికి సోమవారం సింగరేణి భవన్ వేదికగా హైదరాబాద్‌లో డిప్యూటీ సీఎల్‌సీ సమక్షంలో యూనియన్లు, అధికారుల సంయుక్త సమావేశం జరగనుంది. ఇదే రోజు షెడ్యూల్ ప్రకటించే అవకాశం ఉంది. మొత్తం 17 కార్మిక సంఘాలు ఈ సమావేశానికి హాజరు కానున్నాయి. ఎన్నికల షెడ్యూల్ ప్రకటనతో పాటు యూనియన్‌లకు సంబంధించిన ఎన్నికల గుర్తులు కూడా కేటాయిస్తారు. సింగరేణి డైరెక్టర్ పర్సనల్ జే పవిత్రన్‌కుమార్ సహా డిప్యూటీ సీఎల్‌సీ శ్యాంసుందర్ ఇందులో పాల్గొంటారు.

'21శాతం వేతన పెంపుతో కార్మికులకు నష్టం'

శ్రీరాంపూర్: బొగ్గు గని కార్మికులకు 50శాతం వేతనాలను 10వ వేజ్‌బోర్డులో పెంచుతామని హామీ ఇచ్చిన జాతీయ సంఘాలు 21శాతం పెంపుకు అంగీకరించడంతో కార్మికులకు నష్టం వాటిల్లుతుందని టీబీజీకేఎస్ ఉపాధ్యక్షుడు సురేందర్‌రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం ఆయన శ్రీరాంపూర్‌లో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. 9వ వేతన ఒప్పందంలో 24శాతం పెరిగితే, 10వ వేతన ఒప్పందంలో 21శాతం వరకే అంగీకరించి కోల్‌ఫీల్డ్ అలవెన్సును రాకుండా చేయడం ఏమిటని ప్రశ్నించారు. మూల వేతనంపై పెంపుదల కాకుండా 5వేల కోట్ల ప్యాకేజీ దాటకుండా అంకెల గారడీ చేస్తున్నారని పేర్కొన్నారు. సమావేశంలో టీబీజీకేఎస్ కేంద్ర కమిటీ నాయకులు మంద మల్లారెడ్డి, బంటు సారయ్య, రాఘవరెడ్డి, బండి రమేష్, పానుగంటి సత్తయ్య, నెల్కి మల్లేష్, చాట్ల అశోక్, లెక్కల విజయ్ పాల్గొన్నారు.

టీబీజీకేఎస్ తప్పుడు విధానాలతో నష్టం

యైటింక్లయిన్‌కాలనీ: టీబీజీకేఎస్ తప్పుడు విధానాలతో కార్మిక వర్గానికి తీవ్ర నష్టం వాటిల్లిందని హెచ్‌ఎంఎస్ ఆర్జీ-2 ఉపాధ్యక్షుడు దశరథం పేర్కొన్నారు. ఆదివారం ఓసీపీ-3 సీహెచ్‌పీ, బేస్‌వర్క్‌షాప్‌లలో జరిగిన గేట్‌మీటింగ్‌లలో ఆయన మాట్లాడారు. సకలజనుల సమ్మె వేతనాలు కొందరికే వచ్చాయని, టీబీజీకేఎస్ నాయకుల అవినీతి కారణంగా మెడికల్ బోర్డు మూతపడిందని తెలిపారు. ఏదో సాధిస్తారని గెలిపిస్తే గ్రూప్ తగాదాలతో అంతర్గత ఎన్నికలకు వెళ్ళిన చరిత్ర టీబీజీకేఎస్‌దని దశరథం పేర్కొన్నారు. కార్మికుల పక్షాన పోరాడుతున్న హెచ్‌ఎంఎస్ యాజమాన్య బెదిరింపులకు తలొగ్గబోదని తెలిపారు. గేట్‌మీటింగ్‌లో గోపాల్‌రెడ్డి, ఆరిఫ్, బర్ల రవీందర్, రాకం లక్ష్మయ్య, ఆశాలు, అశోక్ పాల్గొన్నారు.

'ఈఎస్‌ఐ 100పడకల ఆసుపత్రి ఏర్పాటుకు కేంద్ర మంత్రి అంగీకారం'



దత్తాత్రేయకు వినతి పత్రం అందజేస్తున్న నాయకులు

శ్రీరాంపూర్: సింగరేణి తాత్కాలిక కార్మికులకు ఈఎస్‌ఐ సేవలు అందించేందుకు 100పడకల ఆసుపత్రిని ఏర్పాటు చేయడానికి కేంద్ర మంత్రి బండారు దత్తాత్రేయ అంగీకరించినట్లు బీఎంఎస్ రాష్ట్ర అధ్యక్షుడు పులి రాజారెడ్డి పేర్కొన్నారు. ఆదివారం ఆయన శ్రీరాంపూర్ విలేకరులతో మాట్లాడారు. తాము సింగరేణి కాంట్రాక్టు కార్మిక సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఆదివా రం ఉదయం దత్తాత్రేయను కలిసి పలు సమస్యలు విన్నవించామన్నారు. కార్యక్రమంలో కాంట్రాక్టు కార్మిక సంఘాల ఐక్య వేదిక నాయకులు కొండపర్తి శంకర్, సత్యనారాయణ, మధు, పెద్దపల్లి గట్టయ్య, బీజేపీ భూపాలపల్లి జిల్లా ఇన్‌చార్జి కీర్తిరెడ్డి పాల్గొన్నారు.

కార్మికుడి మృతితో ఎల్లక్కపేటలో విషాదం

చెన్నూర్: ఆదివారం వేకువజామున శ్రీరాంపూర్ ఏరియాలోని ఎస్‌ఆర్‌పి- 3 గనిలో ప్రమాదశవాత్తు రత్న రాజిరెడ్డి(57)అనే సింగరేణి కార్మికుడు మృతి చెందడంతో చెన్నూర్ మండలం ఎల్లక్కపేటలో విషాదచాయలు అలుముకున్నాయి. రాజిరెడ్డి స్వగ్రామం దుగ్నెపల్లి గ్రామం కాగా వృత్తి రీత్యా ఎల్లక్కపేట గ్రామములో స్థిర నివాసం ఏర్పరుచుకున్నాడు. కాలనీలో ఎంతో అన్యోన్యంగా ఉండే రాజిరెడ్డి మృతి చెందాడన్న విషయాన్ని కాలని వాసులు జీర్ణించుకోలేక పోతున్నారు. పోస్టుమార్టం అనంతరం రాజిరెడ్డి మృతదేహాన్ని ఎల్లక్కపేట కు తీసుకు రావడంతో కుటుంభ సభ్యులు, బంధువుల రోదనలు మిన్నంటాయి.

బొగ్గు గనిలో ఆగిన ఊపిరి

- ఎస్సార్పీ-3లో టబ్బులు మీదపడి ట్రామర్ మృతి
- ఆర్కె-5బీలో మరో కార్మికునికి తీవ్ర గాయాలు
- పరిస్థితి విషమం.. హైదరాబాద్‌కు తరలింపు

బండ కింద మరో కార్మికుని బతుకు తెల్లారిపోయింది. రెండు గనుల్లో ఆదివారం తెల్లవారు జామున జరిగిన ఒకే విధమైన ప్రమాదాల్లో ఒక కార్మి కుడు మృతి చెందగా, మరొకరికి తీవ్ర గాయాలయ్యాయి.



రోధిస్తున్న కుటుంబ సభ్యులు, ఆర్కె-5బీ గనిలో తీవ్రంగా గాయపడిన కార్మికుడు దాసరి లచ్చయ్య

శ్రీరాంపూర్: శ్రీరాంపూర్‌లోని సింగరేణి కాలరీస్ ఎస్సార్పీ-3,3ఏ గనిలో ఆదివారం తెల్లవారు జామున ఐదు గంటల ప్రాంతంలో జరిగిన గని ప్రమాదంలో రత్న రాజయ్య అలియాస్ రాజిరెడ్డి(51)అనే యాక్టింగ్ కార్మికుడు మృతి చెందాడు. తోటి కార్మికుల కథనం ప్రకారం రత్న రాజయ్య గనిలోని 17వ లెవల్ 16వ క్రాస్ కట్ పని స్థలం జంక్షన్‌లో ట్రామర్‌గా నైట్ షిఫ్టులో యాక్టింగ్ విధులు నిర్వహిస్తున్నాడు. జంక్షన్ నుంచి వచ్చే భర్తీ కోల్ టబ్బులను మిగితా టబ్బులతో లింక్ చేస్తూ ట్రాక్‌లైన్ మార్చేందుకు సంకెల్ వేస్తుండగా హ్యాండ్ లీవర్ చానెల్స్ వద్ద లేకపోవడం, చాంద తీస్తుండగా భర్తీ టబ్బులు వేగంగా వెనక్కి రావడం(అరియా)తో టబ్బులు పైన పడ్డాయి. దీంతో రత్న రాజయ్యకు తీవ్రగాయాలయ్యాయి. తోటి ట్రామర్ కార్మికులు గమనించి మైన్ సూపర్‌వైజర్లు, అధికారులకు సమాచారం అందించారు. వెంటనే రత్న రాజయ్యను టబ్బుల నుంచి తొలగించి ఏరియా ఆసుపత్రి రామకృష్ణాపూర్‌కు తరలిస్తుండగా మార్గమధ్యంలోనే మృతి చెందాడు. సీనియర్ ట్రామర్ కార్మికున్ని కేటాయించకుండా నైట్‌షిఫ్టులో కోల్‌ఫిల్లర్‌గా ఉన్న రత్న రాజయ్యను యాక్టింగ్ ట్రామర్‌గా విధులు నిర్వహించడం వల్లనే ప్రమాదం జరిగిందని తోటి కార్మికులు ఆవేదన వ్యక్తపరిచారు. ట్రామర్ల రక్షణ కోసం మ్యాన్‌హోల్స్ ఏర్పాటు చేయకుండా, హ్యాండ్ లీవర్స్ పెట్టకపోవడం వల్ల టబ్బులు పైన పడి రత్న రాజయ్య మృతి చెందాడని తోటి కార్మికులు తెలిపారు. మృతుడికి భార్య రాజేశ్వరి, కుమారులు సత్యనారాయణ, సంతు, కూతురు సౌందర్య ఉన్నారు. రత్న రాజయ్య మృతితో కుటుంబీకులు, బంధువుల రోధనలతో ఏరియా ఆసుపత్రి ప్రాంగణం విషాదభరితమైంది. గని మేనేజర్ రమేష్, ఏజెంట్ విజయభాస్కర్‌రెడ్డి, సంక్షేమాధికారి రాజు, గుర్తింపు సంఘం నాయకులు మృతుడికుటుంబాన్ని ఓదార్చారు.

● ఆర్కె-5బీ గని ప్రమాదంలో..

శ్రీరాంపూర్: శ్రీరాంపూర్‌లోని ఆర్కె-5బీ గనిలో ఆదివారం తెల్లవారు జామున జరిగిన ప్రమాదంలో దాసరి లచ్చయ్య అనే యాక్టింగ్ ట్రామర్ కార్మికుడు తీవ్రంగా గాయపడ్డాడు. గనిలో 4వ సీమ్ నుంచి 3వ సీమ్‌కు వెళ్ళే 10వ లెవల్ వద్ద టన్నల్స్ కొడుతున్నారు. ఈ క్రమంలో బొగ్గు రవాణా కోసం ట్రాక్‌లైన్ నిర్మిస్తున్నారు. రాత్రి విధుల్లో బొగ్గు లోడ్‌తో భర్తీ టబ్బులను హాలర్ తాడు ద్వారా కాకుండా జామ్‌లు వేస్తూ లైన్లు మార్చాలని సీనియర్ అండర్ మేనేజర్ ఎల్లయ్య ఆదేశించడంతో ట్రామర్ కార్మికుడు విధుల్లో నిమగ్నమయ్యాడు. ట్రాక్‌లైన్ మార్చే క్రమంలో ఒక్కసారిగా భర్తీ టబ్బులు వేగంగా డౌన్‌సైడ్‌కు వచ్చి దాసరి లచ్చయ్యను ఢీకొట్టాయి. దీంతో తలకు తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే అతన్ని సింగరేణి ఏరియా ఆసుపత్రికి తరలించారు. అతని పరిస్థితి విషమంగా ఉండటంతో హైదరాబాద్‌కు తరలించారు. సమాచారం అందగానే గని మేనేజర్ రాజేందర్, డీజీఎం పర్సనల్ చిత్తరంజన్‌కుమార్, ఇతర అధికారులు సందర్శించి గాయపడిన కార్మికుడు లచ్చయ్యను హైదరాబాద్‌కు తరలించారు.

'కోల్‌ఫీల్డ్ అలవెన్స్ ఇవ్వకపోతే దేశవ్యాప్త సమ్మె'

శ్రీరాంపూర్: బొగ్గు గని కార్మికుల 10వ వేతన ఒప్పందంలో వేతన పెంపుదల ప్యాకేజీలతో ముడిపెడుతూ కోల్‌ఫీల్డ్ అలవెన్సు నిరాకరించినందు వల్లే జాతీయ సంఘాలు దేశ వ్యాప్త సమ్మెకు సిద్ధమవుతున్నాయని ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, వేజ్‌బోర్డు సభ్యుడు సీతారామయ్య పేర్కొన్నారు. ఆదివారం ఆయన శ్రీరాంపూర్‌లో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. తాము గత వేతన ఒప్పందం కంటే మెరుగుదల ఉంటేనే అంగీకరిస్తామని , అవసరమైతే సమ్మెకు దిగుతామని హెచ్చరించామని, దీంతో 4760కోట్ల ప్యాకేజీ కోసం అంగీకరించారని తెలిపారు. 4శాతం స్పెషల్ అలవెన్సు ఇవ్వడానికి నిరాకరించడంతో వేతన ఒప్పందం బహిష్కరించామన్నారు. తిరిగి ఈ నెల 24న ఢిల్లీలో కేంద్ర మంత్రుల సమక్షంలో వేతన చర్చలు జరుగుతాయన్నారు. సమావేశంలో ఏఐటీయూసీ కేంద్ర కార్యదర్శి ఎం.సమ్మయ్య, ల్యాగల శ్రీనివాస్, కొట్టె కిషన్‌రావు, బాజీసైదా, వేణుమాధవ్, రాంచందర్, అశోక్‌రెడ్డి, బియ్యాని శ్రీనివాస్, సమ్మిరెడ్డి, బాల్‌రెడ్డి పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న సీతారామయ్య

● గోదావరిఖనిలో..

గోదావరిఖని: ఢిల్లీలో ఈనెల 24న జరుగనున్న 10వ వేజ్‌బోర్డు సమావేశంలో బొగుగ్గని కార్మికులకు వేతన ఒప్పంద సమరణ జరుగాలని లేని పక్షంలో దేశ వ్యాప్త సమ్మెకు వెనుకాడబోమని ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి వాసిరెడ్డి సీతారామయ్య స్పష్టం చేశారు. ఆదివారం స్థానిక భాస్కర్‌రావు భవన్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వ డిపార్ట్‌మెంట్ ఆఫ్ పబ్లిక్ ఎంటర్ ప్రైసెస్(డీపీఈ) నిబంధనల ప్రకారం 15శాతం కంటే ఎక్కువ పెంచకూడదనే నెపంతో యాజమాన్యం అంగీకరించలేదని పేర్కొన్నారు. డీపీఈ నిబంధనలను బొగ్గుగని కార్మికులకువర్తింప చేయకూడదని గతంలో ప్రభుత్వమే అంగీకరించిందన్నారు. అలాగే ఈ ఆర్థిక సంవత్సరం సింగరేణి యాజమాన్యం రూ.395కోట్లు లాభాలు ప్రకటించడం సరి కాదన్నారు. గత ఏడాది 60.3మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి సాధిస్తే రూ.1066.13కోట్ల లాభాలు వచ్చాయని, కానీ ఈ ఏడాది 61.34మిలియన్ టన్నులు సాధిస్తే కేవలం రూ.395కోట్లు వచ్చాయని ప్రకటించడంలో ఆంతర్యం ఏమిటని ఆయన ప్రశ్నించారు. ఇప్పటికైనా సింగరేణి యాజమాన్యం వాస్తవ లాభాలను ప్రకటించాలని డిమాండ్ చేశారు. సమావేశంలో యూనియన్ అధ్యక్షుడు వై గట్టయ్య, నాయకులు మిర్యాల రంగయ్య, డీ శేషయ్య, వేల్పుల నారాయణ, మడ్డి ఎల్లయ్య, శ్రీనివాస్, కనుకయ్య, చేరాలు, రామస్వామి, జగదీశ్వర్ పాల్గొన్నారు.

అధికారులపై క్రిమినల్ కేసులు పెట్టాలి

- పలు యూనియన్ నాయకుల డిమాండ్

శ్రీరాంపూర్: శ్రీరాంపూర్‌లోని ఎస్సార్పీ-3, ఆర్కె-5బీ గనుల్లో ఇద్దరు ట్రామర్ కార్మికులు ప్రమాదానికి సంబంధించి బాధ్యులైన అధికారులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని యూనియన్ల నాయకులు డిమాండ్ చే శారు. గని ప్రమాద సంఘటన తెలువగానే ఆదివారం టీబీజీకేఎస్ ఉపాధ్యక్షుడు సురేందర్‌రెడ్డి, కేంద్ర కమిటి నా యకులు బంటు సారయ్య, మల్లారెడ్డి, ఏఐటీయూసీ కేంద్ర కార్యదర్శులు భానుదాస్, సమ్మయ్య, ల్యాగల శ్రీనివాస్, హెచ్‌ఎంఎస్ ఉపాధ్యక్షుడు పేరం రమేష్, కరీముల్లా తదితర నాయకులు ఏరియా ఆసుపత్రిని సందర్శించి మాట్లాడారు. గనుల చట్టాన్ని అతిక్రమిస్తూ ఉత్పత్తి వేగం పెంచడానికి వీటీసీ శిక్షణ ఇవ్వకుండా ఇతర క్యాటగిరిల కార్మికులను ట్రామర్లుగా విధులు కేటాయించడం వల్లనే ఈ ప్రమాదాలు జరిగాయన్నారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు వేణుమాధవ్, హన్మంతు, చంద్రయ్య, టీబీజీకేఎస్ నాయకులు నెల్కి మల్లేష్, నీలం సదయ్య, లెక్కల విజయ్, హెచ్‌ఎంఎస్ నాయకులు అశోక్‌కుమార్, మల్లయ్య, నర్సింగరావు, శ్రీనివాస్, సత్యనారాయణ పాల్గొన్నారు.

ఇరుగు.. పొరుగు..

బీఎంఎస్ బ్రాంచి ఉపాధ్యక్షుడి ఎన్నిక

భూపాలపల్లిటౌన్: బీఎంఎస్ భూపాలపల్లి బ్రాంచి ఉపాధ్యక్షుడిగా బుర్ర సారయ్యను ఏకగ్రీవంగా ఎన్నికున్నట్లు ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు కొండపాక సాంబయ్య గౌడ్ తెలిపారు. ఆదివారం ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి కమిటీని ఎన్నుకున్నట్లు తెలిపారు. బ్రాంచి కార్యదర్శిగా నల్లం రాజశేఖర్‌రెడ్డి, ప్రచార కార్యదర్శిగా సిలువేరు కుమార్‌లతో మరికొంత మందిని బ్రాంచి నాయకులుగా ఎన్నుకున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు భట్టు రవి, గీస సంపత్, దొంగల రాజేందర్, కంబాల రాజయ్య, బొందెల భగవాన్, మాచనవేని రవీందర్, పులి సంపత్, బీఎంఎస్ నాయకులు కిష్టయ్య, బిరుదు వెంకన్న, ఇందుపల్లి అరుణ్‌కుమార్, లింగాల రవికుమార్, బండి శ్రీనివాస్, అల్లం సంపత్, భగత్, విద్యాసాగర్, తదితరులు పాల్గొన్నారు.

కాంట్రాక్టు కార్మికుల సంబరాలు

శ్రీరాంపూర్: సింగరేణి కాంట్రాక్టు కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయడంపై టీఆర్‌ఎస్ అనుబంధ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో కార్మికులు ఆదివారం సంబరాలు జరుపుకున్నారు. శ్రీరాంపూర్ బస్టాండ్ వద్ద ఉన్న కార్మికుడి విగ్రహానికి అధ్యక్షుడు గుమ్మడి శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు ఐత శేఖర్, కార్యదర్శి కిరణ్, ఎంపీటీసీ బండారి సుధాకర్ ఆధ్వర్యంలో క్షీరాభిషేకం చేశారు. అనంతరం బాణాసంచా పేల్చి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంట్రాక్టు కార్మికులకు హైపవర్ కమిటి వేతనాలు కూడా అమలు చేయాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు ప్రభాకర్, శ్రావణ్, సురేష్, కొమురయ్య, లింగయ్య, రాజయ్య, రవీందర్, రాజేష్, కిరణ్, శేఖర్, మియాజోద్దీన్, రమణ, బండి తిరుపతి పాల్గొన్నారు.

వరుణుడి కరుణతో

పొలాలకు కళ

వ్యవసాయ పనుల్లో రైతన్నల బిజీ



నారును పొలంలో వేస్తూ..



పత్తిలో కలుపు తీస్తూ..

జిల్లాలో రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలతో పత్తి చేలన్నీ కళకళలాడుతున్నాయి. వరినాట్లు ముమ్మరమయ్యాయి. ఇన్నాళ్లూ వానల కోసం కళ్లు కాయలు కాసేలా ఎదురుచూసిన అన్నదాతలు పొలం పనుల్లో బిజీగా మారారు. ఆదివారం వర్షంలోనూ మడులు సిద్ధం చేస్తూ, నాట్లు వేస్తూ, పత్తిచేలల్లో కలుపుతీస్తూ కనిపించారు. మందమర్రి, మంచిర్యాల, బెల్లంపల్లి, తాండూర్, జన్నారం, భీమారం, లక్షెట్టిపేట, జైపూర్ మండలాల్లో వర్షం ఎక్కువగా ఉండడంతో ఆయా ప్రాంతాల్లో చెరువుల కింద వరినాట్లు ఊపందుకున్నాయి.

◆ ఆంధ్రజ్యోతి, మంచిర్యాల



ఒడ్డు చెక్కుతూ..



నాటు వేస్తూ..

వ్యవసాయ పనుల్లో రైతులు



పొలాన్ని సిద్ధం చేస్తూ..

పత్తి గట్టెక్కింది..

- అత్తె రాజయ్య, రైతు



ఎనిమిదిన్నర ఎకరాల్లో పత్తి వేసిన. వర్షం కోసం ఎదురు చూసి కళ్లు కాయలు కాసినయ్. రెండు రోజుల నుంచి వాన మంచిగ పడుతంది. దీంతో ఇక పత్తి గట్టెక్కినట్టే. మరో వారం పాటు వర్షాలు కురిస్తే ఢోకా ఉండదు.

నాట్లు వేస్తున్నం..


-ఉడత మల్లయ్య, రైతు



నార్లు పోసి, వానల కోసం ఎదురుచూస్తున్నం. రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలతో నాట్లు మొదలుపెట్టినం. వర్షం ఇలాగే కొనసాగితే బావుల్లో నీరు పైకి వస్తంది. అప్పుడు పంట దక్కుతది. లేకుంటే ఎండిపోతది.

ఆరెకరాల్లో నాటేసిన..

- వెంకటేశ్, రైతు



ఆరెకరాల్లో వరి నాటు వేసిన. వర్షాల కోసం ఎదురుచూసిన. రెండు రోజులుగా మంచిగ పడుతున్నయి. ఇక పంటను కాపాడుకునే పనిలో ఉన్న. ఇంకా కొద్దిరోజులు వర్షాలు పడాలని దేవుడిని వేడుకుంటున్న.

'ఖని' ప్రభుత్వాసుపత్రిలో బాల భీముడు



గోదావరిఖని ప్రభుత్వాసుపత్రిలో జన్మించిన శిశువు

4.5కిలోల బరువుతో సాధారణ ప్రసవం

కళ్యాణ్‌నగర్: గోదావరిఖని ప్రభుత్వాసుపత్రిలో బాలభీముడు జన్మించాడు. తుమ్మ మహేశ్వరి అనే మహిళ ఆదివారం సాధారణ ప్రసవం ద్వారా 4.5కిలోల బరువున్న మగశిశువుకు జన్మనిచ్చింది. మంచిర్యాల జిల్లా చెన్నూరు మండలం బడ్డిగూడెంకు చెందిన మహేశ్వరి, సతీష్ దంపతులు చెన్నూర్‌లో కూలీ పని చేసుకుంటూ జీవిస్తున్నారు. గతంలో వీరికి ఇద్దరు ఆడపిల్లలున్నారు. మూడో కాన్పు కోసం గోదావరిఖని ప్రభుత్వాసుపత్రికి వెళ్లగా ఆసుపత్రి సూపరింటెండెంట్ సూర్యశ్రీ ఆధ్వర్యంలో డాక్టర్ చంద్రశేఖర్, పద్మ, నర్సు సరోజ మహేశ్వరికి సాధారణ ప్రసవం చేశారు. తల్లీబిడ్డలు క్షేమంగా ఉన్నట్టు వైద్యులు తెలిపారు.



శిశువు తల్లి, వైద్య సిబ్బంది



ఉప్పొంగి ప్రవహిస్తున్న పొచ్చెర జలపాతం



జలపాతం వద్ద సందర్శకుల సందడి

'పొచ్చెర' పరవళ్లు..

బోథ్: రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు వాగులు వంకలు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. చిన్న చిన్న వాగుల్లోని నీరు పెద్ద వాగుల్లో కలవడంతో జలపాతాలు పరవళ్లు తొక్కుతున్నాయి. ఈ నేపథ్యంలో ఆదిలాబాద్ జిల్లా బోథ్ మండలంలోని పొచ్చెర జలపాతం ఆదివారం ఉప్పొంగి ప్రవహించింది. సెలవు దినం కావడంతో జలపాతం అందాలను తిలకించేందుకు భారీ సంఖ్యలో సందర్శకులు తరలివచ్చారు.